Published from Ananthapuramu
RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కావలెను

లోకల్ RNI కలిగి అక్రిడేషన్ కు అన్ని అనుమతులతో ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు అనంతపురం జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, శ్రీసత్య సాయి జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, కదిరి,పుట్టపర్తి, మడకశిర, పెనుకొండ, రాప్తాడు,రాయదుర్గం, కళ్యాణ దుర్గం,ఉరవకొండ, తాడిపత్రి, సింగనమల నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్
95021 16677

అనంతపురము
ANANTHAPURAMU

| సంపుటి:02 | సంచిక:310 | ఆదివారం | ఆగష్టు 10, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No.02 | Issue No.310 | Sunday | 10 August 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

**అవకాశాలు కల్పిస్తే అధ్భుతాలు సృష్టిస్తారు**
**ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం**
**అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్**
**టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి**
**గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు**
**54 వేల ఇళ్లు నిర్మిస్తాం**

**రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు**
**రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు**
**-అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,పాడేరు:-
ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేం దుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల

# అరకు కాఫీ బ్రాండింగ్ కి టాటా సంస్థతో ఎంఓయూ

**ఐటీడీఏలతో రబ్బర్, కాఫీ బోర్డులు ఒప్పందాలు**
**పర్యాటకంలో హోమ్ స్టేల అభివృద్ధికి ముందుకొచ్చిన ఓయో**
**ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గిరిజనుల అభివృద్ధికి కుదిరిన 21 ఒప్పందాలు**

ప్రజాభూమిప్రతినిధి,ఏఎస్ఆర్ జిల్లా/ పాడేరు:
గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆదివాసీలకు జీవనోపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించటం లాంటి అంశాల్లో ఏపీ ప్రభుత్వం కీలకమైన ఒప్పందాలను కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని వివిధ సంస్థలు ఈ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అరకు కాఫీ మార్కెటింగ్ సహా వివిధ అటవీ, గిరిజన ఉత్పత్తులకు దేశీయంగా, విదేశాల్లో మార్కెటింగ్ కల్పించేలా ఈ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. రంపచోడవరం ఐటీడీఏ ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు వివిధ మౌలికసదుపాయాల కల్పన, సాగు విస్తరణ కోసం కేంద్రీయ రబ్బర్ బోర్డు ఐటీడీఏ తో ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజన ఉత్పత్తుల విక్రయాలు, అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకుగానూ జీసీసీతో ఒప్పందం కుదిరింది. స్థానికంగా డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అరకు కాఫీ కియోస్క్ ను మెప్మా ద్వారా ఏర్పాటు చేసేందుకు కూడా మరో ఒప్పందం కుదిరింది. ఇక గిరిజన సహకార కార్పోరేషన్ ఉత్పత్తులను అమెరికా లాంటి దేశాల్లో విక్రయించేందుకుగానూ హాతీ సర్వీసెస్ ఎల్ఎల్ సీ కంపెనీతోనూ జీసీసీ ఒప్పందం చేసుకుంది.

మిగతా 2లో

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రాఖీ పౌర్ణమి సందర్భంగా ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కి అడ్మిన్ డి.సి.పి.కె. జి. వి.సరిత ఐ.పి.ఎస్.రక్షాబంధన్ ప్రతీకగా రాఖీ కట్టి స్వీట్ తినిపించి శుభా కాంక్షలు తెలియజేసారు.ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ..రాఖీ పండుగను పురస్కరించుకొని ఎన్.టి. ఆర్. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్ అని, ఈ పండుగ ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజంతా ఆనందంగా ఉండాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి.కె.జి.వి సరిత మాట్లాడుతూ... రక్షా బంధన్ తనకు ఎంతో ఇష్టమైన రోజు, తన సోదరుడు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు,

మిగతా 2లో

## టీడీపీకి పట్టం కట్టేందుకు పులివెందుల ప్రజలు సిద్ధంగా ఉన్నారు: పార్ధసారధి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని మంత్రి పార్థసారథి ధీమా వ్యక్తం చేశారు. పులివెందుల ప్రజల నుంచి టీడీపీకి మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. వైసీపీ హయాంలో అంతులేని అవినీతి, అక్రమాలు జరిగాయని... దీంతో పులివెందుల ప్రజలు టీడీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పట్ల విజన్ కనిపించ లేదని... బటన్ నొక్కాం, పని అయిపోయింది అనుకున్నారని పార్థసారథి ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఇచ్చామని చెప్పి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించలేదని విమర్శించారు. జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా చెరువులు నింపలేకపోయారని ఎద్దేవా చేశారు. పులివెందులలో గృహ నిర్మాణం కూడా దారుణంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయల సీమలో స్టీల్ ప్లాంట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని చెప్పారు.

## మా కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు రజనీకాంత్ గారు అండగా నిలిచారు: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సూపర్ స్టార్ రజనీకాంత్‌పై ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రజనీ కాంత్ సినీ ప్రస్థానంలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, తమ కుటుం బానికి కష్టకాలంలో ఆయన అం దించిన మద్దతును గుర్తుచేసుకున్నారు.

మిగతా 2లో

## సెలవు రోజులు త్వరగా పని కానిచ్చేయండి..!
## ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ ఉచిత సలహాలు ..!

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా అక్రమ నిర్మాణాల్లో కీలక పాత్ర పోషించిన 42వ డివిజన్ ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ అక్రమాలు అవినీతి రోజురోజుకి పెరిగిపోతున్నాయి.ఇందుకు ఉదాహరణగా విజయవాడ భవానిపురం 42వ డివిజన్ స్వాతి థియేటర్ రోడ్డు ఫేస్ కమర్షియల్ బిల్డింగ్ పైన నిర్మిస్తున్న అక్రమ నిర్మాణమే ఇందుకు సాక్ష్యం, సెలవు రోజులవడంతో త్వరగా చక చక పనులు చేసేసుకోవాలి అని ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సలహాలు ఇచ్చినట్టుగా ప్రచారం జరుగుతోంది.అందుకనే ఈ అక్రమ నిర్మాణాల్ని అడ్డుకునే ప్రయత్నం చేయలేకపోతున్నారని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కి సైతం వాటాలు అందడంతో ఈ అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.అక్రమ నిర్మాణాలపై స్థానికంగా ఉండే కొందరు



సోమవారం నాడు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది

## ఓరి బిల్డింగ్ బ్రోకర్ ..?



నీ బ్రోకరిజంలో చేసిన భ్రష్టు పనులెన్నో గా...
అందుకే చిట్టినగర్ లో మేడ కట్టావ్ గా...
పదకొండు సంవత్సరాలు...ప్లాన్ లిప్పిచ్చిందేన్నో..
ఆవినీతి జిపి అంట కాగితివి..
అవకాశాలు తగ్గకుండా అతనితో కలిసి అప్పనంగా దోచుకుంటివి...
మీఅక్రమ కట్టడాలకు ఆ క్రిమినల్ గాడిని కాపలాగా పెట్టుకుంటివి...
ఆ కిల్లిగాడి లొల్లి ఖాకీల చేతిలో భద్రంగా ఉన్నా...
ఊరు దాటే రోజులు దగ్గరలో ఉన్నా కూడా..
నీ బ్రోకర్ పనులకు వాడి కారుకూతలు తోడై...
నాటి సిటీ ప్లానర్ నిస్సిగ్గుగా చేసిన పనితో..
ఎన్నో కొంపలు కొల్లగొట్టి ఎంత దోచుకున్నారో ...
ఆ అమ్మ అండతోఇలా చేస్తుంటే..
అమ్మకే కాగితాలు వస్తుంటే..
జిపి శిస్యుడు చెబితే కిల్లిగాడి కి మొస్తే..
వాడి లొల్లి తో నీ నయవంచన మాయమవుతుందనుకుంటావా..
ఈ మోసగాళ్ల అవినీతి లో ఆ అధికారికి వాటా ఎంత...?
అత్యున్నత స్థాయి లో ఉన్నా ఇంత అన్యాయం చేస్తారా..
జగనన్న జమానాలో జరిగింది ఇప్పుడు కూడా జరుగుతుంటే...
ఈ బ్రోకర్లంతా జగన్మోహనుడి పేరు తోనే జేబులు నింపుకున్నారు గా...
నాడు బాసటగా నిలిచి... దోచాడు కాసుల రెడ్డి
నేడు కూడా ..కమిషనల కోసం కమిషనర్ పేరు తో ..
పేరుకే కూటమి ప్రభుత్వం .. కుట్రలు మాత్రం అగకపోయే...
ఆ ఇరవై గజాలకి అనుమతి అక్కర్లేదా...
అది అక్రమమని తెలిసి సక్రమం మంటారా...
ఇదేనా మీ చిత్త శుద్ధి...ఏది అక్రమం...ఏది సక్రమం..

**పూర్తి వివరాలు వచ్చే సంచికలో**

ప్రజాభూమి

## మా కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు రజనీకాంత్ గారు అండగా నిలిచారు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు లోకేశ్ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు. "రజనీకాంత్ శకంలో మనం జీవించడం అదృష్టం. ఆయన చిత్ర పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని లోకేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆయన తమ కుటుంబంతో రజనీకి ఉన్న అనుబంధాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. "మా కుటుంబం అత్యంత కష్ట కాలంలో ఉన్నప్పుడు రజనీకాంత్ గారు మాకు అందించిన అచంచలమైన మద్దతును ఎప్పటికీ మర్చిపోలేను" అని లోకేశ్ భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ' చిత్ర బృందానికి విజయం చేకూరాలని ఆకాంక్షించారు. అంతేకాదు, స్పెషల్ గా ఎడిట్ చేసిన రజనీకాంత్ పవర్ హౌస్ వీడియోను కూడా లోకేశ్ పంచుకున్నారు.

# సంపాదకీయం

## నియోజకవర్గం టాక్.. కొన్ని ఫుల్లు - కొన్ని నిల్లు!



రాజకీయం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటుంది. నాయకుల తీరు, పార్టీల తీరును.. వారు వ్యవహరించే విధానాలను బట్టి రాజకీయాలు ఆధారపడి ఉంటాయి. నియోజకవర్గాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ఇక, నాయకుల తీరు తెన్నులు.. నియోజకవర్గాన్ని బట్టి మారుతూ ఉంటా యి. అయితే.. కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో రాజకీ యాలు ఫుల్లుగా ఉన్నాయి. దీనికి కారణం.. అక్కడ నాయకులకు కొరత లేదు. కానీ, మరికొన్ని నియోజకవర్గాల్లో మాత్రం నాయకుల కొరత వెంటాడుతోంది. ఈ పరిస్థితి ప్రతిపక్షం వైసీపీకి మాత్రమే పరిమితం కాలేదు. టీడీపీకి కూడా ఎదురైంది. గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్నవాటిలోనూ.. వచ్చే ఎన్నికల నాటికి నాయకులను మార్చే ప్రయత్నం చేయాలని తాజాగా చంద్రబాబు నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ముందు అప్పటి కప్పుడు కాకుండా.. ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తే.. మరుసటి ఎన్నికల్లోనూ విజయం దక్కించుకునేందుకు అవకాశం ఉంటుందని చంద్రబాబు తల పోస్తున్నారు. ఇలాంటి నియోజకవర్గాలు చాలానే ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో నాయకులు వచ్చే ఎన్నికల నాటికి తప్పుకొనే అవకాశం ఉంటుందని అంచనా ఉంది. ఇలా మార్పు దిశగా అడుగులు వేస్తున్న నియోజకవర్గాల్లో కొందరు వివాద రహితులు ఉన్నారు. మరికొందరు వివాదాల తోనూ ఉన్నారు.

ఉదాహరణకు రాజమండ్రి రూరల్. ఇక్కడ నుంచి చివరి సారి.. అంటూ గత ఎన్నికల్లో బుచ్చయ్య చౌదరి సీటు తెచ్చుకున్నారు. ఈయన వివాద రహితుడే. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి వయసు రీత్యా ఈయనను తప్పించి.. ఈ సీటును జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.చిత్తూరు జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే వివాదంలో చిక్కుకున్నారు. ఈయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ.. ఇక్కడ వేరే నాయకులకు పార్టీ బాధ్యతలు అప్పగించింది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి ఈయన ఉన్నా.. లేకున్నా.. మార్పు ఖాయం. ఇక, ఇదేసమయంలో కొన్ని నియోజకవర్గాల్లో లెక్కకు మిక్కిలిగా నాయకులు ఉన్నారు. మైలవరం వంటివి ఈ జాబితాలో ఉన్నాయి.

గత ఎన్నికల్లో త్యాగాలు చేసిన వారు ఉన్నారు. వాస్తవానికి 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పెంపు జరిగితే.. ఇబ్బందులు ఉండవు. లేకపోతే.. మాత్రం మరోసారి నాయకులకు , పార్టీలకు కూడా ఇబ్బందులు తప్పవన్న చర్చ సాగుతోంది.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది**

'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం...అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలను కున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్**

'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఎఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు ఛత్తీస్గడ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు**

'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

**గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు**

ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్**

'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు' అని సీఎం చంద్రబాబు తెలిపారు. రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం'ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు-గొండిగూడ, కొయ్యూరు-చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం-కొయ్యూరు NH-516E విస్తరణ పనులు, రాయపూర్-విశాఖపట్నం సెక్షన్ NH-130CD, భద్రాచలం-కుంటNH-30 సెక్షన్, లంబసింగి-పాడేరు, చింతూరు-మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి' అని సీఎం తెలిపారు.విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు'పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడ వరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు. గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లిఅరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను. వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## అరకు కాఫీ బ్రాండింగ్ కి టాటా సంస్థతో ఎంఓయూ

మొదటిపేజీ తరువాయి

యూఎస్ఏలోనూ జీసీసీ సంస్థ తన రీటైల్ ఆపరేషన్స్ చేపట్టేలా ఈ ఒప్పందం తోడ్పడనుంది. గిరిజన ఉత్పత్తులను ఏపీతో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు గానూ ట్రైఫెడ్ -ఏపీ జీసీసీలు సంయుక్తంగా రీటైల్ షోరూమ్ లను ఏర్పాటు చేసేందుకు ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. గిరిజనుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేం దుకు ఉద్దేశించి ఈ ఒప్పందం తోడ్పడనుంది. అలాగే షోరూముల వద్ద అరకు కాఫీ కియోస్క్ లను ఏర్పాటు చేయాలని కూడా ఒప్పందంలో అవగాహన కుదిరింది. ప్రముఖ కార్పోరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థ కూడా ఆర్గానిక్ అరకు కాఫీని బ్రాండ్ చేసేందుకు, మార్కెట్ చేసేందుకు జీసీసీతో ఒప్పందం చేసుకుంది. చింతపల్లిలో రెడ్ చెర్రీ పండ్ల రైపెనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ సహా మౌలిక సదుపాయాల కల్పన కోసం సబ్ కో సంస్థ ఎంఓయూని కుదుర్చుకుంది. గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేల అభివృద్ధికి ఎంఓయూలుప్రస్తుతం ఉన్న ప్రాంతంతో పాటు అదనంగా 1600 హెక్టార్లలో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ఐటీసీ సంస్థ ఐటీడీఏ పాడేరుతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే 4010 హెక్టార్లలో స్థానిక రైతుల సహకార సంస్థతో కలిసి ఐటీసీ కాఫీని సాగుచేస్తోంది. కాఫీ బోర్డు కూడా గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు విస్తరణ, నాణ్యమైన కాఫీ పంట ఉత్పత్తి, సాగులో సుస్థిర విధానాల అమలు కోసం ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ కల్పించే అంశంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీ మార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. పసుపు ఉత్పత్తి, వివిధ టర్మరిక్ ఉత్పత్తులకు మార్కెటింగ్ ను అనుసంధానించటం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్విప్ సంస్థ ఐటీడీఏతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీజన్ల వారీగా ఉత్పత్తి అయ్యే అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళా సంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్బీ సంస్థ మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. ఇక పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు ఓయో హోమ్స్, హోమీ హట్స్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుకోసం మార్పు సొసైటీ కూడా ఎంఓయూ చేసుకుంది. అలాగే ప్రకృతి సేద్యం, మార్కెటింగ్ సదుపాయాలు, జీవనోపాధి తదితర అంశాల్లోనూ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకు వచ్చింది

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

మొదటిపేజీ తరువాయి

అన్నదమ్ములు -అక్కచెల్లెళ్ల మధ్య బంధం ఎప్పుడు బలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. పరిపాలనా పరంగా ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని, ప్రజలకు టెక్నాలజీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు సేవలు చేస్తూ పోలీసింగ్ లో ఎన్.టి.ఆర్ జిల్లాను అంధ్రప్రదేశ్ కే కాకుండా దేశానికే రోల్ మోడల్ తీర్చిదిద్దుతున్నారు. ఇలాంటి సేవలను మరిన్ని ప్రజలకు చేస్తూ మహోన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం బ్రహ్మ కుమారీస్ సంస్ద నుండి వచ్చిన బ్రహ్మ కుమారీ పద్మజ పోలీస్ కమీషనర్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసారు.

## రష్యా దగ్గర ఆయిల్ కొనటం మానేస్తే ఏం జరుగుతుంది?

న్యూఢిల్లీ:అగ్రరాజ్య అధినేత ట్రంప్ భారత్ మీద వేసిన తాజా ఆర్డర్ తెలిసిందే. రష్యా నుంచి ముడి చమురు కొనటం ఆపేయాలని. అలా చేయని పక్షంలో మోయలేని టారిఫ్ భారాన్ని మోపుతానని స్పష్టం చేయటం తెలిసిందే. ట్రంప్ చెప్పినట్లు చేయకపోతే భారత్ కు జరిగేదేమిటి? అన్న అంశంపై ఇప్పటికే చాలా లెక్కలు వచ్చాయి. ఇదంతా బాగానే ఉంది. మరి.. ట్రంప్ చెప్పినట్లుగా రష్యా నుంచి ముడిచమురు కొనటం ఆపేస్తే ఏమవుతుంది? భారత ఆర్థిక వ్యవస్థ మీదా.. భారతీయుల మీద పడే ప్రభావం ఎంత? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.మన ముడి చమురు అవసరాల్ని రష్యా చాలా వరకు తీరుస్తుంది. ఉక్రెయిన్ తో రష్యాకు పంచాయితీ మొదలైన తర్వాత యూరోపియన్ దేశాలు రష్యాపై ఆర్థికఆంక్షలు విధించటం తెలిసిందే.

ఈ నేపథ్యంలో తన ముడిచమురును కారుచౌకగా భారత్ కు అమ్ముతోంది. దీని ద్వారా భారత్ భారీగా లాభపడింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రష్యా ముడిచ మురు వద్దని భారత్ భావిస్తే.. మన మీద మోపలేని భారం పడటం ఖాయం. ఒక విధంగా చూస్తే.. దేశ ఆర్థిక వ్యవస్థనే ప్రతికూలంగా మార్చే ప్రమాదం పొంచి ఉంది. అదెంత అంటటే.. ఆయిల్ దిగుమతుల బిల్లు 2026లో 9 బిలియన్ డాలర్లు..2027లో 12 బిలియన్ డాలర్ల వరకు భారం పడే ప్రమాదం ఉంది.

ముడి చమురు కోసం పూర్తిగా అరబ్ దేశాల మీద ఆధారపడితే.. భారీ ఎత్తున ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. అదే జరిగితే.. ఇప్పుడున్న పెట్రోల్.. డీజిల్ ధరలు భారీగా పెరగటం ఖాయం అది నేరుగా ప్రజల జేబులకు చిల్లు పడేలా చేస్తుంది.మన దేశ చమురు అవసరాల్లో ఇప్పుడు రష్యాదే సింహభాగం. ఉక్రెయిన్ తో యుద్ధం మొదలు కావటానికి ముందు వరకు రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసే ముడి చమురు మొత్తం దిగుమతుల్లో 1.7 శాతం వాటానే ఉండేది. అది కాస్తా ఇప్పుడు 35.1 శాతానికి చేరింది. 2025లో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ముడి చమురు 245 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురు కాగా.. అందులో రష్యా వాటానే 88 మిలియన్ మెట్రిక్ టన్నులు.

ట్రంప్ సుంకాల షాక్ కు తలొగ్గి రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపేస్తే.. అదనపు భారం మాత్రమే కాదు.. భారత్ బాటలో ప్రపంచ దేశాలు కొనుగోలు తగ్గిస్తే.. ఆ ఒత్తిడి అరబ్ దేశాల మీద పడుతుంది. దీంతో.. ముడి చమురు ధర పెరగటం ఖాయం. అదే జరిగితే.. భారత్ మీద మరింత భారం పడుతుంది. రష్యా నుంచి భారత్ మాత్రమే కాదు.. పలు దేశాలు ముడి చమురు కొనుగోలు చేస్తున్నాయి. మొత్తం ఎపిసోడ్ లో ఉన్న సానుకూల అంశం ఏమంటే.. రష్యాతో పాటు దాదాపు నలభై దేశాల నుంచి భారత్ ముడి చమురు కొనుగోలు చేస్తుంది. ఇదో సానుకూల అంశంగా చెప్పాలి. ఏమైనా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపేస్తే జరిగే నష్టం ఎక్కువగా ఉంటుందని మాత్రం చెప్పక తప్పదు.

## సిలిండర్ పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం

**ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం**

**మృతుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేసిన హోం మంత్రి అనిత, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్**

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



నగరంలోని ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో బుక్కావీధి వద్ద వెల్డింగ్ షాపులో గురువారం సాయంత్రం సిలిండర్ పేలుడు జరిగి ముగ్గురు మరణించిన ఘటనలో ఆయా మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల సహాయం అందించనున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించగా ఈ మేరకు ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయాన్ని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం అందజేశారు. నగరంలోని ఫిషింగ్ హార్బరు ప్రాంతంలో నివసిస్తున్న మృతుడు చింతకాయల ముత్యాలు ఇంటికి శనివారం విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావులతో కలసి వెళ్లి పరామర్శించారు. ముత్యాలు భార్య ప్రమీల, వెల్డింగ్ షాపులో పనిచేసే మరో వ్యక్తి శ్రీను భార్య లక్ష్మిలతో మాట్లాడి వారికి ప్రభుత్వం అండగా వుంటుందని, ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. అనంతరం ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల సహాయానికి సంబంధించిన చెక్కులు అందజేశారు. సున్నపు వీధిలో నివసిస్తున్న వెల్డింగ్ షాపు యజమాని మృతుడు గణేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని హోం మంత్రి పరామర్శించారు. ఆయన భార్య సుధకు ధైర్యం చెప్పి రూ.10 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో ముగ్గురు వ్యక్తుల మరణించారని, గాయాల పాలైన వారిలో ఎర్రా ఎల్లాజీ, రంగారావులో కె.జి.హెచ్.లోను, పి.సన్యాసి మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారికి అందుతున్న వైద్య చికిత్సలను నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా, మెరుగైన వైద్య అందించేలా అధికారులను, ఆసుపత్రి వైద్యులను ఆదేశించామని చెప్పారు. వెల్డింగ్ షాపు సమీపంలోని పలు దుకాణాల్లో వున్న వారు కూడా ఈ ఘటనలో గాయపడినట్లు తెలిసిందని, వారికి కూడా వైద్య సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ ఘటనలో వెనువెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టిన నగర పోలీసు కమిషనర్, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను అభినందించారు.సిలిండర్ పేలుడు ఘటనపై పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణుల దర్యాప్తు జరుగుతోందని, పేలుడుకు గల కారణాలపై ఇప్పుడే ఒక నిర్ధారణకు రాలేమని చెప్పారు. సముద్రంలో దొరికిన గుర్తు తెలియని వస్తువులను భద్రపరచడం, వాటి గురించి అధికారులకు సమాచారం ఇవ్వడంపై పోలీసు, రెవిన్యూ శాఖల ద్వారా మత్స్యకారుల్లో అవగాహన కలిగిస్తామని చెప్పారు

## రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు ఘన నివాళి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి





ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బీహెచ్ఈఎల్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అధికారులు ఘనంగా నివాళు లర్పించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీహెచ్ఈఎల్ హెచ్ఆర్ ఏజీఎం ఎస్.లీల, డీజీఎం చంద్రశేఖర్ అతిథులుగా విచ్చేశారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వాలు తోడ్పాటునందించాలని వివిధ కార్మిక సంఘాల నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో దామోదర్ భాషా, సరోజ్ పరిటా, ఎస్టీ, ఎస్సీ జనరల్ సెక్రటరీ కొల్లి దేవుడు, సీహెచ్ మురళీ, బీసీ నాయకులు సీతం నాయుడు, అల్లి అప్పలనారాయణ, ఎస్టీ అధ్యక్షులు జి.చినబాబు, బి.రామన్న, ఎస్.నీలకంఠారావు, జి.వెంకట్రావు, సింహాద్రి, తిరుపతిరావు, ఎన్. శ్రీనివాసరావు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు. 1992నుంచి పదేళ్ల పాటు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి ఆదివాసీల సమస్యల్ని ఆమోదం కమిటీ అధ్యయనం చేసిందని వారంతా గుర్తు చేశారు. 1994నుంచి 2014వరకు ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న ఏటా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని

**పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు గ్రామంలో జాతీయ రహదారి వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ సంతోషిమాత అమ్మవారి 13వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటు న్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

## నాపై దాడికి కారకులు నారా లోకేష్, బీటెక్ రవి లే

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి**


ప్రజాభూమి, పులివెందుల



జరగబోయే జెడ్పిటిసి ఉప ఎన్నికలో నాపై దాడి జరుగుతుందని కొంతమంది టిడిపి నాయకులు నాకు వర్తమానం పంపారన్నారు. నాకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని పత్రికల ద్వారా డిఐజి కోయ ప్రవీణ్ కు విజ్ఞప్తి చేస్తున్నానని ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో నాపై దాడి చేసేందుకు టిడిపి నాయకులు సిద్ధంగా ఉన్నారని నాకు రక్షణ కల్పించాలన్నారు. నేను నిరాయుధున్ని, నాపై దాడి జరిగితే కారకులు రాష్ట్ర ప్రభుత్వం,నారా లోకేష్, బీటెక్ రవి లే అన్నారు. పోలీసులు నన్ను కాపాడే లేకపోతేవారిపై సుమోటోగా కేసు నమోదు చేసి సిబిఐ ద్వారా ఎంక్వయిరీ చేయాలన్నారు. ఇక్కడున్న పోలీసుల పై నాకు నమ్మకం లేదన్నారు. పులివెందులలో పోలీసులు పచ్చ కండువాలు కప్పుకొని తిరుగుతు న్నారన్నారు.

## బొడ్డు లోకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమిరామచంద్రాపురం,



రామచంద్రాపురం మండలం అనుపల్లి పంచాయతి, అనుపల్లి గ్రామానికి చెందిన బొడ్డు లోకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి బొడ్డు లోకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని . ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదగయా క్షేత్రంలో స్వయంభూ శ్రీ దత్తాత్రేయ స్వామివారి మూలక్షేత్రములో లక్ష మల్లెల అర్చన

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో దక్షిణ కాశీగా స్వయంభు శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం దేవస్థానంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వయంభూ శ్రీ దత్తాత్రేయ స్వామివారికి స్వయంభూ శ్రీ దత్తాత్రేయ స్వామివారికి “లక్ష మల్లెల అర్చన” ఆలయ అర్చకులు శ్రీ కోట ఫణి శర్మ మరియు ఋత్విక్కులు వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా మహారాష్ట్ర నుండి వచ్చిన భక్తులు శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి రాఖీ పౌర్ణమి రోజున రాఖీ కట్టి స్వామివారి ఆశీర్వాదం ఉండాలని పిల్లాపాపలతో సుఖసంతోషాలతో అన్నాచెల్లెలు అనుబంధం ఎప్పటికీ వీడలేని బంధం అని అన్నారు మహారాష్ట్ర నుంచి ముఖ్యంగా పిఠాపురంలోని వెలసిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి రాఖీ పౌర్ణమి రోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారినీ ఒక అన్నగా భావించి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకుంటారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సహాయ కమీషనర్ కార్యనిర్వహణా ధికారి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కా చెల్లమ్మ కి చీరలు కానుకగా ఇచ్చిన మర్రేటి శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లోపిఠాపురం శాసనసభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం జనసేన పార్టీ ఇన్చార్జ్ మర్రేటి శ్రీనివాస్ రాఖి పౌర్ణమి సందర్భంగా నియోజక వర్గంలో ఉన్న ఆడపడుచులకు 40.సంవత్సరాల లోపు వింతతువులకు పవన్ కళ్యాణ్ తన స్వంత నిధులతో ఒక అన్నగా వారికి రక్షణ గా నేను ఉన్నాను అని, వారికి చీరలు పంపించి పంపిణీ చెయ్యాలని పిఠాపురం నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజక వర్గంలో ఉన్న జనసేన నాయకులకు, కార్యకర్తలకు వీర మహిళలకు భాద్యతలు అప్పగించారు. పిఠాపురం నియోజకవర్గం ఉన్న వితంతు ఆడపడుచులు అందరికీ చీరలు పంచి పెట్టడం జరిగిందిఈ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం 14వ వార్డులో జనసేన నాయకులు రెడ్డెం భాస్కరరావు వనం వీరబాబు, చోడిశెట్టి రాజా, కొత్తె%శీ% రమేష్, బండి కృష్ణార్జున మరియు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు చేతుల మీదుగా చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది

## రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నకు సోదరి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు రాఖీ కట్టు,

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణం రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నకు శ్రీ పాదుల వార్కి సోదరి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు రాఖీ కట్టుశుభ తరుణం.పిఠాపురంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి దేవాలయం నుండి అమ్మవారి నుండి రాఖి సమర్పించుటకు శ్రీపాద సంస్థానం నకు వెళ్లి స్వామి వారికి రక్షాబంధన్,పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరమ్మ వారి దేవాలయం అధ్యక్షులు దంగేటి సత్యనారాయణ మూర్తి, ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వెలగా వెంకట నగేష్, ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా జోన్ చైర్పర్సన్ ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, కాకినాడ జిల్లా డిస్ట్రిక్ట్ కన్వీనర్ బోడ సతీష్, పిఠాపురం మండల్ ఆర్య వైశ్య అధ్యక్షులు రేపాక రమేష్, కర్ణాటక తాతాజీ, మరియు, ఉప్పాడ కొత్తపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూరగాయలు రఘు మరియు కోశాధికారి ఇతరయావన్మంది పట్టణ, మండల ఆర్యవైశ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న ఇంటింటా ప్రచారం

**సైకిల్ గుర్తుకు ఓటు వేయండి మారెడ్డి లతా రెడ్డిని గెలిపించండి**

**నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలంలో ఆర్.తుమ్మల పల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం శనివారంజడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, లింగాల మండల టిడిపి ఇన్చార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి,మండల మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లతారెడ్డి మాట్లా దుతూ ఒక అవకాశం ఇస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీటిని పరిష్కరించ జేస్తామన్నారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిం చిన పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ, ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.గత ఐదు సంవత్సరాలలో గ్రామాల లో అభివృద్ధి పడకేసిందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థులుగా వైకాపా పార్టీ నాయకులే నామినేషన్ వేశారు

**వాళ్లకు వాళ్లే దాడి చేసుకొని మాపై నిందలు వేయడానికి ప్లాన్ వేశారు**

**పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**

ప్రజాభూమి, పులివెందుల



స్వతంత్ర అభ్యర్థులుగా వైకాపా పార్టీ వ్యక్తులే నామినేషన్ వేశారని, ఎన్నికల రోజున వాళ్లకు వాళ్లే దాడి చేసుకుని మాపై నింద వేయడానికి ప్లాన్ చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు.ఈ సంద ర్భంగా శనివారం టిడిపి కార్యాలయంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర నలుమూ లల నుంచి పులివెందులకు సాక్షి వాహనాలు, రిపోర్టర్ లు వచ్చారన్నారు.స్వతంత్ర అభ్యర్థులుగా వైకాపా పార్టీ వ్యక్తులే నామినేషన్ వేశారు అన్నారు. వాళ్లకు వాళ్లే దాడులు చేసుకొని మా పై నింద వేయడానికి ప్లాన్ చేస్తున్నారన్నారు.వైయస్ కుటుంబ బంధువులే నామినేషన్ వేయించారు అన్నారు.వాళ్ళ కుట్రలు చేస్తూ మా మీద నిందలు వేస్తున్నారన్నారు. ఎన్నికల రోజున వాహనాలను వారంతటికి వారే పగలగొట్టుకుని మాపై నింద వేయడానికి చూస్తున్నారన్నారు. ఆరోజు ఏం జరిగి నా మాకు సంబంధం లేదని ఆయన అన్నారు పోలీసులు ఎన్నికల కమీషన్ కు విజ్ఞప్తిగా ముందే తెలియజేస్తున్నామన్నారు.ఓటర్లు షిఫ్టింగ్ విషయం మాకూ తెలియదు అన్నారు. కేవలం వైకాపా నాయకులు దానిని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఒకే గ్రామ పంచాయితీ లో ఓటర్ల మార్పు చేశార న్నారు.ఇప్పటికే ఓటర్ స్లిప్పులు పంచడం జరిగిం దన్నారు.ఓటర్ల షిఫ్టింగ్ విషయం ఎన్నికల కమీషన్ చూసుకుంటంది అని ఆయన తెలిపారు. వైకాపా నాయకులు ఇవన్నీ వదిలేసి ఓట్లు సజావుగా జరిగేటట్లు చూడాలన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే వారికి ఓటు వేయండి

**యువకుడు ఉత్సాహవంతుడు హేమంత్ రెడ్డి ని గెలిపించండి**

**ఫ్యాన్ గుర్తుకు పై మీ ఓటు వేయండి ఇంటింటా ప్రచారంలో ఎంపీ అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



రానున్న జడ్పిటిసి ఉప ఎన్నికలలో యువకుడు ఉత్సాహవంతుడు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయా లనే తలంపుతో వైసిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని, మీ అమూ ల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధి క మెజారిటీతో గెలిపించాలని ఎంపీ వైయస్.అవి నాష్ రెడ్డి ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా శనివా రం పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఖరిని వారు చెప్పే మాయ మాటలను ఎవరు నమ్మవద్దని, యువకుడు ఉత్సాహవంతుడు చిన్న వయసులోనే ప్రజలకు సేవలు అందించాలని తలంపుతో ముందుకు వస్తున్న హేమంత్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలనిఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ శాతం తగ్గించేందుకే టిడిపి నాయకులు కుట్రలు పన్నుతున్నారని మీ ఓట్లన్నీటిని ఈ గ్రామంలో టి ఆ గ్రామంలో ఆ గ్రామంలో ఈ గ్రామంలో వేయించ డం జరిగింది అన్నారు. ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని మన అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఎన్ని ప్రలోభాలు పెట్టిన లొంగవద్దని రాబోయే రోజులు మళ్లీ మనవేనని ఆయన తెలిపారు. అంతకుముందుగా గ్రామ ప్రజలు వారిని బాణా సంచాలు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. నల్లగుండు వారి పల్లె గ్రామంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి హేమంత్ రెడ్డి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకు లు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు రాఖీ కట్టి సోదరభావం చాటిన హోం మంత్రి అనిత

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి





రక్షాబంధన్ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హోంమంత్రి అనిత రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు. విశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు ఆటోలో ప్రయాణించిన హోంమంత్రి ఆటో డ్రైవర్ గిరీశ్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి, రాఖీ కట్టారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూనే అంకితభావంతో విధులు నిర్వహిస్తుండడంపై అభినందించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. కానిస్టేబుల్ పూర్తి సాయం అందిస్తామని హోంమంత్రి అనిత అన్నారు.

రాఖీ పౌర్ణమి సందర్భంగా విశాఖ జైలుకు హోం మంత్రి అనిత సందర్శన

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం విశాఖపట్నంలోని కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జైల్లోని యువ ఖైదీలకు రాఖీలు కట్టారు. మంత్రి అనిత మొత్తం 30 మంది ఖైదీలకు స్వయంగా రాఖీలు కట్టి,వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణాలో నిందితులుగా ఉన్న ఖైదీలకు అవగాహన కల్పించారు. తెలిసి తెలియని వయస్సులో ఈజీమనీ కోసం తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని చెప్పారు.మంచి%-%చెడులను యువత తెలుసుకోవాలన్నారు. మీకు బంగారు భవిష్యత్తు ఉందని,దాన్ని నాశనం చేసుకోకండి,అని మంత్రి అనిత అన్నారు. బ్రతకడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఖైదీల జీవితాల్లో మార్పు రావాలన్నారు. వచ్చే సంవత్సరం రాఖీ పండుగను మీ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో జరుపుకునే స్థితికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైల్లశాఖ అధికారులకు కూడా రాఖీలు కట్టి సోదరీ స్నేహాన్ని పంచుకున్నారు. గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆమె స్పష్టం చేశారు.

# ప్రజా పందా ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం

ప్రజా భూమి, వేలేరుపాడు




ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పోలవరం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పార్టీ పోలవరం డివిజన్ కార్యదర్శి కట్ట ముత్యాలరావు అధ్యక్షతన 100 మందితో సదస్సు జరిగింది. సభను ఉద్దేశించి మాస్ లైన్ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గద్దల ముత్యాలరావు, కరటం వీరాస్వామి లు మాట్లాడుతూ, గిరిజన హక్కుల కోసం 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఆగస్టు 9న జరపాలని నిర్ణయించిందని. ఒకప్పుడు స్వతంత్రంగా స్వేచ్ఛగా అడవులను అనుభవించే జీవించిన ఆదివాసీలను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని ఆక్రమించినప్పుడు, 75 సార్లు తిరుగుబాట్లు చేసి హక్కులు కాపాడుకున్నారని. కానీ నేటి నరేంద్ర మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు 1980 ఆదివాసి నాటి హక్కులను కాలరాస్తూ, ఆదివాసీలను అడవి నుండి గెంటివేసీ, ఆదాని ,అంబానీలకు కార్పొ రేట్ శక్తులకు అనుకూలంగా మారారన్నారు. ఉన్న నూతన సవరణ చట్టం రద్దు చేయాలని. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, జీవో నెంబర్ 3 అమలు చేయాలని. ఆదివాసి నిరుద్యోగులకు ప్రత్యేక డీఎస్సీ ఇవ్వాలని. పోలవరం నిర్వాసితులు అవుతున్న గిరిజనులకు న్యాయం చేయాలని వారి హక్కులు కాపాడాలని. చతిస్గడ్ నరమేధం మణిపూర్ తదితర ఈశాన్య రాష్ట్రాల ఆదివాసీలపై నిర్బంధం ఆపాలని. ఆదివాసి గిరిజనులందరూ సంఘటితంగా విద్య ,వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని, సాంస్కృతిక సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల పురం సర్పంచ్ సోడే విజయ, నార్లవరం ఎంపిటిసి కరటం రత్తమ్మ. పార్టీ డివిజన్ నాయకులు. ఆశి లక్ష్మయ్య. యూవీకే వెంకట్, రాముడు . కారం సత్యవతి. కుంజ సత్తిబాబ, కారం బాబురావు ,అరుణోదయ నాయకులు రవ్వ వెంకటేష్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా వేలేరుపాడు మండలంలో ఏపీ జిఎస్ (ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య ) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజా భూమి, కామవరపుకోట



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తడికలపూడి శాఖ వారి ఆధ్వర్యంలో, మద్రి సుధాకర్ అలివేలు మంగ కుమారి ఆర్థిక సహాయంతో ఆశ్రమం హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం తడికలపూడి శివాలయం ప్రాంగణంలో పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కండేపు వెంకట సూర్యనారాయణ, తడికలపూడి శాఖ అధ్యక్షులు పావులూరు చంద్రలాల్ గాంధీ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులుచే ప్రారంభించబడినది. ఈ శిబిరం నందు ప్రసూతి విభాగం, జనరల్ మెడిసిన్, ఎముకలు మరియు కీళ్ల విభాగం, చెవి, ముక్కు, గొంతు విభాగం, కంటి విభాగం, చర్మ విభాగములకు సంబంధించిన వైద్య నిపుణులు వైద్య సేవలు అందించడమైనది. ఆశ్రమ%శీ% హాస్పిటల్ వారి ప్రత్యేక బస్సులో అత్యాధునికమైన పరికరములతో ఈసీజీ , ఎక్సరే, అల్ట్రా సౌండ్ స్కానింగ్, గర్భాశయ క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు చేసి 165 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో తడికలపూడి మానవతా కమిటీ వారు ఇటీవల విద్యానిధికి లక్ష రూపాయలు డొనేషన్ చేసిన ప్రెసిడెంట్ పావులూరి చంద్రలాల్ గాంధీ గారిని, జిల్లా మానవతా ప్రెసిడెంట్ కండేపు సూర్యనారాయణ ని సన్మానించారు ,మానవతా జిల్లా కార్యవర్గ సభ్యులు
నేక్కలపూడి సురేష్ బాబు, గౌరవ డైరెక్టర్లు తూతా లక్ష్మణరావు, బొంతు వెంకటేశ్వరావు, బోర్డు డైరెక్టర్లు కరటూరి గంగాధర్ ప్రసాద్, గారపాటి సత్యనారాయణ, వంగపండు శ్రీనివాసరావు,నల్లూరు కాంతారావు ,కోలా శ్రీనివాసరావు, తుమ్మపూడి శ్రీనివాస శేఖర్, సెక్రటరీ వాడవల్లి శివ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు జల్లిపెల్లి గుప్తా , విలేజ్ కన్వీనర్స్ జాదం నరేష్, కొనకళ్ళ కృష్ణారావు, ఆత్మీయ కమిటీ చైర్మన్ అత్యం వెంకటేశ్వరావు ఆత్మీయ కమిటీ డైరెక్టర్లు మెరుగు సుందరం, కట్టా చింతారావు, మోటేపల్లి శ్రీనివాస్, బలుసు సాయి, పెరవలి ప్రభాకర్ రావు, తడికలపూడి కార్యవర్గ సభ్యులు మరీదు సుజాత, బొంతు సౌజన్య, ముళ్ళపూడి బాబి, మునుగోలు రామకృష్ణ రాజు, గుల్ల రాంబాబు, గ్రామ పెద్దలు తూత బాలు , మేక వసంతరావు, తంగళ్ళపల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి గిరిజన నాయకులు

## ఇరువురు గిరిజన నాయకులకు గుర్తింపు బహుమతి ప్రధానం





ప్రజా భూమి, జీలుగుమిల్లి

ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన గిరిజన నాయక పోడు గ్రామాల వారు కన్నాపురం ఐటీడీఏకి తరలి వెళ్లారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి ఆయా గిరిజన తెగలకు సాంప్రదాయాల ప్రకారం గిరిజన నాయకుడు కులస్తులు అమ్మవారి విగ్రహాలను తోడుకొని, సన్నాయి డబ్బులతో ప్రదర్శన చేస్తూ ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభాస్థలికి తాడి వెళ్లారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమ్మవారి అలంకార ప్రాంగణంలో అమ్మవారికి పోలవరం శాసనసభ్యులు బాలరాజు, పోలవరం టైగర్ చైర్మన్ బరుగం శ్రీనివాసరావు, ఐటీడీఏ పీవో రాములు నాయక్ అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాలను ప్రారంభింపజేశారు, గిరిజన నాయక పోడు కులస్తులు అమ్మవారి ప్రదర్శనతో పాటు, నిత్య ప్రదర్శన పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు ఆచార వ్యవహారాలలోని 16 మంది దేవతలను ప్రదర్శింపజేశారు. మలగలంపల్లి గ్రామానికి చెందిన పూజారి బేతి వెంకన్నకు పూజారి అవార్డుతో పాటు మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండలంలోని గ్రామాలు, బుట్టాయిగూడెం మండలంలోని నాయకులు, నాయకుడు పోడు గిరిజనులు కార్యక్రమం నిర్వహింప చేశారు.

# రేఖపల్లిలో ఘనంగా ఆదివాసి దినోత్సవం జరుపుకున్న నాయకపోడు గిరిజనులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం నీ రేఖపల్లిలో నాయకపోడు గిరిజనులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ నాయకపోడు సంఘం నాయకులు గ్రామంలో భారీ ర్యాలీ చేసి, రేఖపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు దిక్కులు పిక్కటిల్లేలా ఆటపాటలతో పాదయాత్ర గా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి, సమస్యలతో కూడిన అధికారులకు వినతి పత్రంనీ సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ (బాలు) మాట్లాడుతూ గిరిజనులు సాగులో ఉన్న అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలని, మండలంలో గిరిజనుల సాగులో ఉన్న భూములకు హాక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారికంగా ఆదివాసీ దినోత్సవం అధికారులు జెండా ఎగురవేసి ఆదివాసీ దినోత్సవం జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70చట్టాన్ని అమలు చేయాలని, గిరిజనేతరులు ఆక్రమించుకున్న గ్రామకంఠం స్థలాలపై, చర్యలు తీసుకోవాలని సూచించారు. జీ. ఓ.నెంబర్: 3ని పునరుద్ధరించి చట్ట బద్ధత కల్పించాలని, 100% ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు చెందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో నకిలీ ఎస్.టి, సర్టిఫికెట్ పొంది ఉద్యోగ అవకాశాలు పొంది , ప్రభుత్వం పథకాలు పొందుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకపోడు సేవ సంఘం సభ్యులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# గిరిజన పిల్లలు ఉన్నత విద్యతో జీవిత ప్రమాణాలు పెంచుకోవాలి: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### ఎన్డీఏ ప్రభుత్వ పాలన గిరిజనులకు స్వర్ణయుగం.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కోట రామచంద్రపురం ఐటిడిఏ పేరేడ్ గ్రౌండులో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం (అంతర్జాతీయ ప్రపంచ మూలవాసుల దినోత్సవం) వేడుకలు గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే గిరిజన ప్రాంతాల నుండి మహిళలు, యువకులు, పిల్లలు సాంప్రదాయ దుస్తుల్లో, తమ ప్రత్యేక సాంస్కృతిక ఆచారాలతో తరలి వచ్చి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సాంప్రదాయ భూదేవి పూజలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గిరిజనులు తమ జాతి సంప్రదాయాలకు ప్రతీకలైన నృత్యాలు, గీతాలు ప్రదర్శించారు. గిరిజన ఉత్పత్తులు, హస్తకళలు, ఔషధ మూలికల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఆదివాసి దినోత్సవ వేడుకల ప్రారంభంగా జాతీయ జెండాను ఐటిడిఏ పీవో కె. రాములు నాయక్ ఆవిష్కరించగా, ఆదివాసీ జెండాను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. అనంతరం గిరిజన గీతాలను అందరూ సమూహంగా ఆలపించారు. మహనీయులు డా. బి.ఆర్. అంబేద్కర్, కుమరం భీమ్, బిర్సా ముండా, సోయం గంగులు, పూరెం సింగరాజు దొర, కారుకొండ సుబారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో తొలి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించడం గిరిజన సమాజానికి గర్వకారణం అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలన్నింటిలో ఆనందోత్సా హాలతో ఈ వేడుకలు జరుగుతున్నట్లు చెప్పారు. తాను గిరిజన కుటుంబంలో పుట్టి, ఇక్కడే పెరిగి, డిగ్రీ వరకు చదివి, శాసన సభ్యుడిగా సేవ చేసే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు.గిరిజన కుటుంబాలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, విద్య ద్వారానే ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, వెనుకబాటుతనం తొలగి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని సూచించారు.'జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేక పర్యవేక్షణలో సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి పనులు వేగవంతం చేస్తున్నారని వివరించారు.జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం అసెంబ్లీలో తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అలాగే ఆర్ %డ% ఆర్ నిర్వాసితులకు రూ.1000 కోట్ల ప్యాకేజీ వచ్చేలా కృషి చేసినట్లు వెల్లడించారు.
గిరిజన అభివృద్ధికి, సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్,ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు,' స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఐ.కిషోర్, గిరిజన సంక్షేమ సంక్షేమ డిడి యన్.శ్రీవిద్య, ఐసిడియస్ పిడి పి.శారద, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్ మండల వివిధ శాఖల అధికారులు,ఐటిడిఏ అధికారులు, ఉద్యోగులు,యం.పి.పి కారం శాంతి, జడ్పిటిసి సభ్యురాలు మొడియం రామతులసి,గ్రామ సర్పంచి ఉయికే బొజ్జియ్య, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,గిరిజన నాయకులు,ఆదివాసీ ప్రజలు, వివిధ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడు లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

### చట్టాలు అమలు అయితేనే ఆదివాసీలకు భద్రత.వక్తల సూచన.

ప్రజాభూమి, వేలేరుపాడు



ఆదివాసిలంతా ఐక్యమై ఆదివాసి వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపు ఇచ్చింది.ప్రపంచ ఆదివాసి దినోత్సవంను పురస్కరించుకొని, ఆదివాసి సంక్షేమ పరిషత్ ( 274/16) ఆధ్వర్యంలో శనివారం వేలేరుపాడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత వేలేరుపాడు హై స్కూల్ గ్రౌండ్ నుండి భారీ ర్యాలీ తో వేలేరుపాడు ప్రధాన సెంటర్లో ఆదివాసి సాంప్రదాయ వాయిద్యాల తోటి, ఆదివాసి కళాకారుల నృత్యాలతోటి అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వేలేరుపాడు తహాశీల్దార్ కార్యాలయంలో కార్యక్రమానికి విచ్చేసిన అతిధుల తోటి ఆదివాసి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆదివాసి యోధులను గౌరవించడం జరిగింది. అనంతరం ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడే సీతారామయ్య , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ నాయకులతో పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ,భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన చట్టాలు పటిష్టంగా అమలు జరిగితేనే ఆదివాసులకు రక్షణ, బద్రత ఉంటుందని చట్టాలు అమలు కాకుంటే ఆదివాసులకు రాజ్యాంగ హక్కులు అందని ద్రాక్ష గానే మిగిలిపోతాయని, అంతేగాక చట్టాలు నీరు గారి పోవడం వలన ఐదవ షెడ్యూల్ భూభాగంలోని, భూమి ,నీరు ,అడివి అందులోని ఖనిజ సంపదను ఆదివాసియేతరులు దోచుకుంటారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వాలు మరియు ఏజెన్సీలో పనిచేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వలన 1/70 చట్టం ఉల్లంఘించబడుతుందని, ఐదవ షెడ్యూల్ భూభాగం లోని ప్రధాన మండల కేంద్రాలన్ని కూడా ఆదివాసి యేతరుల కబ్జాలో ఉన్నాయని అన్నారు. ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా వ్యాపారాలు వ్యవసాయం భూకబ్జాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వాలు స్పందించి ఆదివాసి చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని నాన్ ట్రైబల్ వలసలు ఏజెన్సీలోకి రాకుండా అరికట్టాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఆదివాసి సంస్కృతి చట్టాలు హక్కులు పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆదివాసి పండుగలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దినోత్సవానికి విచ్చేసిన ఆదివాసులకు, యువతీ, యువకులకు ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీలంతా ఉన్నత చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలని, చదువుల్లో రాణిస్తూనే ఆదివాసుల హక్కుల కోసం పోరాడాలని రాజకీయ పార్టీలకు అతీతంగా ఆదివాసులను చైతన్యపరిచి కొమరం భీమ్, పూరి సింగరాజు, భీర్స ముండ వంటి ఆదివాసి అమరవీరుల స్ఫూర్తి తోటి ఉద్యమాన్ని భవిష్యత్తు తరాల కోసం ఆదివాసి మనగడం కోసం, అస్తిత్వం కోసం తీవ్రతరం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు, ఆదివాసీ ఆట అసోసియేషన్ జిల్లా నాయకులు మండల నాయకులు,ఆదివాసి యువతి యువకులు నాయకులు ప్రజలు విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధన్:

### - ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




.వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధనమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోబుట్టువుల అనురాగాన్ని చాటుకునే రక్షాబంధన్ రోజున ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అక్కా చెల్లెమ్మలకు ఎమ్మెల్యే బడేటి చంటి శుభాకాంక్షలు తెలిపారు. రక్షా బంధన్ సందర్భంగా శనివారం ఉదయం నుంచి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలువురు మహిళలు ఎమ్మెల్యే బడేటి చంటికి రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. కేక్ లు కట్ చేయించి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాబోయే కాలంలో కూడా మహిళలందరికీ అన్నగా తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. తాను ప్రజాప్రతినిధి అయిన ప్పటికీ మహిళలకు మాత్రం అన్నగా అండగా ఉండి, వారికి అన్ని మేళ్ళు జరిగేలా తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు,కార్యదర్శి మరియు వివిధ హోదాలో ఉన్న మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# గన్ని వీరాంజనేయులు కి రాఖీ కట్టి సోదర సోదరీ భావాలను పంచుకున్న జడ్పి చైర్మన్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



శనివారం నాడు రాఖి పౌర్ణమి సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్, జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కి రాఖి కట్టి, సోదర సోదరీ భావాలను పంచుకున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి పండుగ భారతీయ సాంప్రదాయంలో సోదర సోదరీల మధ్య ఉన్న అపూర్వమైన అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. సోదరి కట్టే రాఖీ కేవలం ఒక దారమే కాకుండా, అది ప్రేమ, ఆప్యాయత, రక్షణ, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సోదరుడు తన సోదరిని ఎల్లప్పుడూ రక్షిస్తానని ఇచ్చే హామీ, సోదరి ఇచ్చే ఆశీస్సులు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు.

# కొండ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలను కూడా అభివృద్ధి పరచాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



నాగరిక సమాజానికి దూరంగా అడవులు, కొండ ప్రాంతాల్లో నివసించే వారు ఆదివాసీలు ( కొండరెడ్లు) వీరు ఒక ప్రాంతానికి పరిమితమైన లేదా ప్రాచీన కాలం నుంచీ ఒకే ప్రదేశంలో జీవనాన్ని సాగిస్తుంటారు, అందుకే వీరిని కూడా ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి పరచాలని, ఆదివాసి కొండ రెడ్ల సంఘం నాయకుడు కోట్ల విజయ శంకర్ రెడ్డి, ఆదివాసి నాయకుడు. కదల కొండారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జీడిగుప్ప గ్రామంలో ప్రపంచం ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకుడు కోట్ల విజయ శంకర్ రెడ్డి అధ్యక్షతన ఆదివాసి నాయకుడు. కదల కొండారెడ్డి శనివారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ జెండా ఆవిష్కరణ సభలో జిల్లా అధ్యక్షులు ముర్ల కనకా రెడ్డి హాజరై, అమరవీరులకు నివాళులర్పించి అల్లూరు జిల్లాలో నివసిస్తున్న కొండరెడ్లందరూ ఉపాధి ఉద్యోగ రాజకీయ వ్యవసాయ అనేక రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారనీ, కావున ప్రభుత్వాలు కొండరెడ్లపై ప్రత్యేక దృష్టి సాధించి కొండ రెడ్ల అభివృద్ధి గురించి, ఐ టి డి ఏ లో ప్రత్యేక నిధులు కేటాయించి ఆర్థికంగా బలపరచడానికి అనేక రకాల సంక్షేమ పథకాలు ఏర్పాటు చెయ్యాలని, యువకులను నైపుణ్య శిక్షణ నేర్పించి ఆర్థికంగా బలపరచాలని, ఇప్పటికీ కునవరం మండలంలో కొండలపై నివసిస్తున్న కొండరెడ్లకు రోడ్లు మార్గం వైద్యం విద్య మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముర్ల రత్నాకర్ రెడ్డి, అందెల శ్రీరామ్ మూర్తి రెడ్డి కనుగుల రవీంద్ర రెడ్డి, అందాల ప్రసాదరెడ్డి, కథల నందిని, అందల రమ్య గొల్ల ఉదయ్ భాస్కర్ రెడ్డి, ముర్ల శివ శంకర్ రెడ్డి, కనుగుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు గ్రామంలో మురళి కృష్ణం రాజు పర్యటన

## గుమ్మిడి నూకరాజు కుటుంబాన్ని పలకరించిన మురళిరాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రతిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన గుమ్మిడి వర తండ్రి నూకరాజు ని పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడుగి తెలుసుకుని డాక్టర్ సౌమ్య తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు నానిపల్లి వెంకన్న ,మారెళ్ళ అప్పన బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల సాధన కోసం ఆదివాసీలు ఐక్యం కావాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆదివాసీ జాతుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతోనే ఏటా ఆగస్టు 9న 'అంతర్జాతీయ ఆదివాసీ ' దినోత్సవం ను జరుపుకుంటున్నామని, మన ఆదివాసీల హక్కులు సాధన కోసం ఆదివాసీలు అందరం ఐక్యంగా పోరాడాలని, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు ఆదివాసీలకు పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ ఆదివాసీ ' దినోత్సవం సందర్భంగా మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయితీ పరిధిలోని గుండుగూడెం, పత్తిపాక గ్రామాల ఆదివాసీలు గ్రామంలో ర్యాలీ చేసి, ఆదివాసీలకు ప్రతిక అయిన ఆకుపచ్చ జండాను ఎగురవేసి, అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ఆదివాసి నాయకులు మాట్లాడుతూ మన ఆదివాసీలకు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, భాషా ఉన్నాయని, వాటిని మనం కాపాడుకుంటూ మన హక్కులు, చట్టాల పై ప్రతిఒక్క ఆదివాసి అవగాహన కలిగివుండాలని, ఆచారాలు పటిష్టంగా అమలు జరిగేవిధంగా మన పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు, పీసా ఉప అధ్యక్షుడు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# సోదరీ, సోదరుల అనుబంధ సూచకంగా జరుపుకునే పండుగ, రక్షా బంధన్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుంది. సోదరీ, సోదరుల అనుబంధ సూచకంగా జరుపుకునే పండుగ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను, మండలంలోని గ్రామ గ్రామాన మండల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ రాఖీ పండుగ సందర్భంగా అన్నా చెల్లెళ్ళు, కుటుంబ సభ్యులు అందరూ వేకు వజామున నిద్ర లేచి తల స్నానాలు చేసి, తమ సమీపంలోని దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించుకుని, అనంతరం తమ సోదరులకు సోదరీ మణులు, నుదుట బొట్టు పెట్టీ, చేతికి రక్షా బంధన్ నీ కట్టి, సోదరుడి ఆశీస్సులు పొందారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. సోదరీ తన సోదరుడు మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకుంటారు. నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష అన్న సంకేతాన్ని చాటి చెప్పేలా రాఖీ పండుగ ప్రతీ ఏడాది శ్రావణ పౌర్ణమి నాడు ఘనంగా జరుపుకుంటారు. అటువంటి ఈ రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి పండుగను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా మండల ప్రజలు జరుపుకున్నారు.

# మాజీ ఎమ్మెల్యే వర్మకి రాఖీ కట్టిన అక్క చెల్లెమ్మ, మున్సిపల్ కౌన్సిలర్ అన్నపూర్ణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నలపై అక్కచెల్లెమ్మలకు ఉన్న ప్రేమ అభిమానం తెలిపే విధంగా రక్షాబంధన్ కట్టి వారికి రక్షణగా ఉండేదే రాఖీ పౌర్ణమి అని, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తనకున్న అభిమానాన్ని తెలుపుతూ రక్షాబంధనాన్ని పిఠాపురం మున్సిపల్ కౌన్సిలర్ అన్నపూర్ణ రాఖీ పౌర్ణమి రోజున రాఖి మాజీ ఎమ్మెల్యే వర్మకి కట్టడం జరిగింది.అనంతరం పట్టణంలో ఉన్న అక్క చెల్లెలు అందరూ కలిసి వారి ప్రేమను తెలుపుతూ రక్షాబంధనాని వారికి కట్టడం జరిగింది. అన్నారు.ఈ సందర్భంగా ప్రేమ అభిమానంతో ఈ రక్షాబంధనం కట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నా పై ఇంత ప్రేమ మక్కువ చూపుతున్న పిఠాపురం నియోజకవర్గం అక్క చెల్లెళ్లకు నేను ఎంతో రుణపడి ఉంటానని మీకు ఏ కష్టం వచ్చినా మీ వర్మన్న ఉన్నాడు అని మర్చిపోవద్దనిఅన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్స్ ఫోరం ఉపాధ్యక్షులుగా అనిశెట్టి వెంకట సుబ్బారావు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంపార్టీ కేంద్ర కార్యాలయం నుండి పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన అనిశెట్టి వెంకట సుబ్బారావును పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్స్ ఫోరం ఉపాధ్యక్షులుగా నియమించడమైనది అని తెలిపారు.ఈ సందర్భంగా అనిశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి అత్యున్నత స్థానం ఉంటుందని అది కొంచెం ముందు వెనక అవుతుంది కానీ ఎవరిని పార్టీ మర్చిపోదని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సుబ్బారెడ్డి సాగర్ నుండి సాగు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

## ఘన స్వాగతం పలికిన సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేయాలి గాని దండగలా చేయకూడదని ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని సుబ్బారెడ్డి సాగర్ సాగునీటి ప్రాజెక్టు జలాలను రైతాంగానికి ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా విడుదల చేసారు.సుబ్బారారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభకు పూర్ణకుంభం, పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పదివేల ఎకరాల ఆయకట్టు గల సుబ్బారెడ్డి సాగర్ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రూ. 16 లక్షల వ్యయంతో పాపయ్య డ్యామ్ నిర్మించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పలు సంక్షేమ పథకాలతో పాటు అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకంలో భాగంగా రైతుల ఖాతాలో పెట్టుబడులు పెట్టే సమయానికి ఏడు వేల రూపాయల జమసేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు యాళ్ళ జగదీష్,మంతెన వెంకటరమణ,లొండ లోవరాజు, వరుపుల రామకృష్ణ,సత్యంశెట్టి సీతబాబు, యర్రా బత్తుల గోవిందనాయుడు,తటవర్తి సుబ్బారావు,వనపర్తి సత్యనారాయణ,దాట్ల అప్పన్నబాబు,బొల్లు కొండబాబు, బొల్లు సోమన్నదొర,బొల్లు వెంకటేశ్వరరావు, సుంకర సోమరాజు,దిడ్డి సుబ్బారావు,దలే నూకరాజు,సారిపల్లి నూకరాజు, లొండ లోవరాజు,ఇరిగేషన్ జెఈ టి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో అధికమైన వర్షపాతం నమోదు :పల్లపు ప్రాంతాలన్నీ నీటముడిగాయి..

## ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపించాయి.. నిరుపయోగమైన మురికి కాలవలు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసిన ప్రజాప్రతినిధులపై కూడా చర్యలు చేపట్టాలి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






గత మూడు నాలుగు రోజులుగా ఏలేశ్వరం మండలంలో విపరీతమైన ఎండలు కాస్తుండగా శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విపరీతమైన వర్షం కురిసింది దీంతో ఏలేశ్వరం పట్టణము లోని లోతట్టు ప్రాంతాలలోని అంతా నీట మునిగాయి. కాగా ఏలేశ్వరం నుండి ఎర్రవరం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి చెరువులు తలపించే విధంగా నీటితో మునిగిపోయింది. అదేవిధంగా బాలాజీ చౌక్ నుండి తిమ్మరాజు చెరువు వరకు ఉన్న రహదారి కూడా నీటితో మునిగిపోయింది. అలాగే బాలాజి చౌక్ నుండి ఏపీ ఆర్ ఎస్ బాలికల గురుకుల పాఠశాల వరకు వర్షం నీటితో నిండిపోయింది.

ఏలేశ్వరం నగర పంచాయతీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం మెయిన్ రోడ్డు అయినా గొల్ల జి గారి పెట్రోల్ బంక్ నుండి బాలాజీ చౌక్ వరకు నిర్మించిన నూతన మురికి కాలువలు రహదారికి పైగా నిర్మించడం వలన ఒక్క నీటి చుక్క కూడా ఆ మురికి కొలవలలోకి చేరుకోలేకపోవును విడ్డూరం. ప్రభుత్వం ఇచ్చిన 14 వ ఫైనాన్స్ నిధులను నగర పంచాయతీ ప్రజాధిపతులు దుర్వినియోగం చేసినట్లే. ఈ నిర్మాణాలు చేపట్టిన అధికార్లతో పాటు వీటిని ప్రతిపాదించిన ప్రజాప్రతినిధులపై కూడా దర్యాప్తు చేసి పోలీసు కేసులను నమోదు చేసి ప్రజా నిధులు దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు అన్ని విధాల ప్రయోజనం కలిగే పనులు చేయకుండా అధిక పనులు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పట్టణాభివృద్ధికి వినియోగించే నిధులను దుర్వినియోగం చేసే అధికారులపై ముందుగా చర్యలు చేపట్టి అనంతరం ఈ ప్రతిపాదనలను ఆమోదించి నిధులను వినియోగం పరిచిన ప్రజాప్రతినిధులపై కూడా కేసులు నమోదు చేసి తిరిగి వారు ఎన్నికలలో పాల్గొనకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పిఠాపురం చందుర్తి దారి దోపిడి పాల్పడిన ఐదుగురు ముద్దాయిలు అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం పెందుర్తి సమీపంలో సమీర్ ప్రజాపత్, గోల్డ్ వ్యాపారం చేస్తున్న వ్యక్తిపై ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు దారి కాసి బంగారం దోపిడి పాల్పడిన వ్యక్తులను ఈరోజు పిఠాపురం పోలీసులు అరెస్ట్ చేశారు.సమీర్ ప్రజాపత్ రాజమహేంద్రవరం భవానీ సిల్వర్స్‌లో గుమస్తాగా పనిచేస్తూ చుట్టుపక్కల ప్రాంతాలలోని వివిధ నగల దుకాణాలకు బంగారం మరియు వెండి వస్తువులను రవాణా చేస్తున్నట్లు, అతను . 28.07.2025న ఉదయం తన మోటార్‌సైకిల్ పై పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలులోని నగల దుకాణాల నుండి బంగారం, వెండి, డబ్బులు తీసుకోని తన మోటార్ సైకిల్ పై చెందుర్తి వెళ్తుండగా రాత్రి సుమారు 08:00 గం.ల సమయంలో మార్గం మధ్యలో కల్వర్ట్ దగ్గరకు వెళ్ళేసరికి వెనుకవైపు నుండి నలుగురు వ్యక్తులు 2 మోటార్‌సైకిళ్ళపై వచ్చి సమీర్ ప్రజాపత్ని బ్లేడుతో బెదిరించి అతని వద్ద నుండి బలవంతంగా 51 గ్రాముల బంగారం, 12.5 కిలోల వెండి మరియు రూ.60,000/- నగదు దోచుకుని అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు పిర్యాది ఇచ్చిన రిపోర్టుపై గొల్లప్రోలు పి.యస్. నందు దారి దోపిడీ గా కేసు నమోదు చేయడమైనది. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్,వారి ఆదేశాలమేరకు, కాకినాడ ఏ ఎస్ పి పర్యవేక్షణలో పిఠాపురం సి. ఐ గారు మరియు సర్కిల్ ఎస్.ఐ లు వారి సిబ్బందితో 4 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు సీసీ ఫుటేజ్ ఆధారంగా ముద్దాయిలను గుర్తించి ది.09.08.2025 తేదీన జల్లూరు గ్రామ శివారులో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేయడమైనది. వారిని రిమాండ్ రిపోర్ట్ తో పిఠాపురం గౌరవ జే ఎఫ్ సి ఎం కోర్టు నందు హాజరుపరుస్తున్నాము.

ముద్దాయిల యొక్క వివరాలు: రౌతు గోవిందు, తండ్రి బాలయ్య, వయసు 48 సం. లు, గనిరెడ్డి సాయి ప్రసాద్ సాయి, తండ్రి శ్రీనివాస్, వయసు 27 సం. లు,కోన సాయిబాబు ఏ సాయి, తండ్రి కృష్ణ, వయసు 20 సం.లు, బొమ్మను విజయ్ ఆనంద్ ఏ విజయ్, తండ్రి రాము, వయసు 21 సం. లు, కుక్కల శివ మణికంఠ ఏమణి, తండ్రి మహాలక్ష్మి, వయసు 20 సం. లు పై ఐదుగురూ పెద్దాపురం నకు చెందినవారు. దొంగిలించబడిన సొత్తు: 51 గ్రాముల బంగారం, 12.5 కిలోల వెండి మరియు రూ.60,000/- నగదు రికవరీ చేసిన సొత్తు: 51 గ్రాముల బంగారం, 12.5 కిలోల వెండి మొత్తం వాటి విలువ రూ.18,50,000/- లుఅలాగే ముద్దాయిలు నేరానికి ఉపయోగించిన 2 మోటార్ సైకిళ్ళుమరియు 5 సెల్ ఫోన్లు స్వాదీన పర్చుకోవడ మైనది.

# ముందుగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంత సేవ సంస్థ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక శ్రీ సూర్యరాయా విద్యానంద గ్రంథాలయం పీఠికాపుర కళావేదిక శ్రీ బాదం ఉదయ సూర్య ప్రకాష్ లక్ష్మీ కుమారి, సన్స్ ప్రాంగణంలో పురుహూతికా లలిత కళా పరిషత్, మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు దేశభక్తి గీతలు మరియు నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమము ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగాల ప్రతిఫలం స్వాతంత్ర దినోత్సవం సుమారు 200 సంవత్సరాలు బ్రిటిష్ వారు మన దేశంలో ఉన్న ప్రజలను బానిసలుగా చేసి పరిపాలించారు అలాంటి పరిస్థులనుండి మన పాలన మనమే చేసుకొనే విధంగా మనకు స్వాతంత్రం రావటానికి పోరాడిన త్యాగ మూర్తులను ప్రతీ రోజూ మనం మననం చేసుకోవాలని అన్నారు. ఆగస్టు 15 ఒక్కరోజే త్యాగమూర్తులను గుర్తు చేసుకోవటం కాదు ప్రతీ రాజూ వాళ్ళను మనసులో మననం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కొండేపూడి శంకరరావు అల్లవరపు నగేష్, పురుహూతిక లలిత కళా పరిషత్ అధ్యక్షులు ఏవివి .ప్రసాద్, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, తటవర్తి సుబ్బారావు, కొమ్మనాపల్లి అప్పారావు, పైండా శ్రీనివాసరావు, చింతపల్లి సింహాద్రి, వనం సత్యప్రియ, వింజమూరి గాయత్రి మరియు పుర ప్రజలు పాల్గొన్నారు

# సోమాలమ్మ ఆలయంలో పంచామృత అభిషేకం, దుర్గా హెూమం

## నిర్వహించిన భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట హై స్కూల్ వద్ద గల సోమలమ్మ తల్లి అమ్మవారి ఆలయం లో శ్రావణ మాసం పౌర్ణమి సమయంలో అమ్మవారికి కుంకుమ పూజ పంచామృత అభిషేకం మండపరాధన, దుర్గా హెూమం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించిన భారతీయ ధర్మ పరిషత్ కార్య నిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు, ఈ కార్యక్రమానికి, భారతీయ ధర్మ పరిషత్ కార్యవర్గం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కరుణ కటాక్షాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ, శ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం జగ్గంపేట పై భాగంలో ఉంటూ జగ్గంపేట గ్రామదేవతల్లో పెద్ద అమ్మ గా ప్రజలను రక్షిస్తూ నారని, చాలా మహిమగల అమ్మవారిని కోరిన కోరికలు చిద్ధించే కల్పవల్లి సోమలమ్మ అమ్మవారు అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు,తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో ఆలయ నిర్మాణం చేసుకుని ,వారి సలహాలు సూచనలు మేరకు గత ఎనిమిది సంవత్సరాలుగా, అమ్మవారికి సేవ చేసుకుంటూ ఈ ఆలయానికి ధర్మకర్తగా నేను లలిత బాబు వ్యవహరిస్తూ అమ్మవారి సేవ చేసుకుంటున్నామని తెలియజేశారు.

## అక్రమ సంబంధమే హత్యకు కారణం: లేపాక్షి ఎస్సై నరేంద్ర

ప్రజాభూమి,లేపాక్షి



మండల పరిధిలోని తిలక్ నగర్ లో ఈ నెల రెండున జరిగిన దాదా పీర్ హత్యకు అక్రమ సంబంధమే కారణమని ఎస్సై నరేంద్ర పేర్కొన్నారు. శనివారం హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు ఎస్సై తెలిపారు. లేపాక్షి పోలీస్ స్టేషన్లో హత్యా నిందితుల వివరాలను వెల్లడించారు. త్యాగరాజు నగర్ కు చెందిన దాదా పీర్ రెండవ భార్య దిల్షాద్ తో అతని మిత్రుడు పవన్ కుమార్ కు అక్రమ సంబంధం ఉందన్నారు. విషయం తెలుసుకున్న దాదా పీర్ తన భార్య దిల్షాద్ను, మిత్రుడు పవన్ కుమార్ ను హెచ్చరించారన్నారు. ఈ నేపథ్యంలో దిల్షాద్, పవన్ కుమారులు దాదా పీర్ ను చంపాలని పథకం వేయడం జరిగిందన్నారు. ఈనెల రెండవ తేదీన మందు పార్టీ ఉందని పవన్ కుమార్, ఇనయతుల్లా, నరసింహులు, బాబా అఫ్రిదిలు మధ్యాహ్నం దాదా పీర్ను వెంటపెట్టుకొని వెళ్లడం జరిగిందన్నారు. తిలక్ నగర్ లో నిర్మానుష్య ప్రదేశంలోని పాడుబడ్డ గృహంలో దాదా పీర్ ను చంపి పరారయ్యారన్నారు. హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, ఎస్సై నరేంద్రల ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని మల్లి రెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న పీర్ భక్తర్ బాబావలి దర్గా వద్ద నిందితులను అరెస్టు చేసి స్టేషన్కు తీసుకురావడం జరిగింది అన్నారు. నిందితులను కోర్టుకు తీసుకు వెళుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## గర్భవతులకు పౌష్టికాహారం అందజేత

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 65 మంది గర్భవతులకు వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ పౌష్టికాహారాన్ని అందజేశారు. లేపాక్షి పీహెచ్సీలో వివిధ గ్రామాలకు చెందిన గర్భవతులకు వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. మధ్యాహ్నం కరణం రమానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తల్లి రమా మణి పేరున చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ట్రస్ట్ ద్వారా సామాజిక సేవలతో పాటు ప్రతి వారం గర్భవతులకు ఉచిత పౌష్టికాహారాన్ని అందచేస్తున్నామన్నారు. తన జీవితకాలం మాతృమూర్తులకు అన్నదానం చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సీతా మహాలక్ష్మి, ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంత జిల్లా ప్రజలకు ఎస్పీ జగదీష్ 'రాఖీ' శుభాకాంక్షలు

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



జిల్లాలోని సోదర, సోదరీమణులందరికీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు. మంచి అనుబంధాన్ని, ఆప్యాయతను పంచే పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని, రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి క్షేమంగా, సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులు కోరుకుంటారన్నారు. సోదర సోదరీమణుల మధ్యన ప్రేమానురాగాలకు సూచికగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అక్కాతమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని, వీరి అనురాగానికి సంకేతమైన ఈ పండుగను ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించిన సెంట్రల్ టీం

ప్రజాభూమి, పుట్లూరు.




పుట్లూరు మండలానికి నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం మెంబెర్స్ డాక్టర్ సాంబశివరావు రీసెర్చ్ ఆఫీసర్ , సబ్బటి నవ్య అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ మడుగుపల్లి, మడ్డిపల్లి గ్రామ పంచాయతీ నందు సెంట్రల్ స్కీం ద్వారా జరిగినటువంటి 11 డిపార్ట్మెంట్లకు సంబంధించినటువంటి పనులను పరిశీలించడం జరిగింది అందులో భాగంగా ఎన్ఆర్ఇజిఎస్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సచివాలయం నందు 7 రిజిస్టర్లు జాబ్ కార్డ్స్, వర్క్ ఫైల్స్ వెరిఫికేషన్ చేయడం జరిగింది సచివాలయం నందు అన్ని శాఖలతో సమీక్షించడం జరిగింది . అదేవిధంగా గ్రామస్థాయిలో గ్రామసభ నిర్వహించి అన్ని శాఖలకు సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడటం జరిగింది అదేవిధంగా హౌసింగ్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఇళ్లను వెరిఫై చేయడం జరిగింది. పి. ఆర్ సంబందించిన రోడ్డు పనులు పరిశీలించడం జరిగింది గ్రామ పంచాయతీలో అందిస్తున్నటువంటి అన్ని రకాల పెన్షన్స్ కొంతమంది పెన్షనర్స్ తో మాట్లాడి ఉన్నారు ఐకెపి కి సంబంధించి లబ్ధిదారులతో గ్రామ సభలో మాట్లాడడం జరిగింది. ఐకేపీ ద్వారా అందిస్తున్న లోన్ లబ్ధిదారుల తో మాట్లాడటం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ , క్లస్టర్ ఏపీడి పుల్లారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శివ ప్రసాద్ , ఏపీఓ తులసి ప్రసాద్, ఈ.సి అంజన్ కుమార్,పి.ఆర్.ఏ.ఈ నరసింహారెడ్డి,,హౌసింగ్ ఏ.ఈ సంధ్య , ఐకెపి ఎపిఎం వెంకటరామిరెడ్డి రెవెన్యూ డిపార్ట్మెంట్ సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది సచివాలయం సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## ఎంపి అవినాష్ రెడ్డీతో వైసీపీ నేతల భేటీ!

ప్రజాభూమి హిందూపురం ప్రతినిధి



కడప ఎంపీ అవినాష్ రెడ్డి తో కొందరు వైసీపీ నేతలు భేటి అయ్యారు. ఈ నెల 12వ తేదీన జరగనున్న జడ్పీటీసీ ఉప ఎన్నిక పై మంతనాలు సాగించారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధార్థ రెడ్డి, హిందూపురం నియోజకవర్గం నియోజకవర్గ వైసీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి తో పాటు వైసీపీ నేతలు కోటి హనుమంత రెడ్డి సిపిసి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం -రూ.15 లక్షల నష్టం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ధనలక్ష్మి రోడ్డులో ఉన్న వస్త్ర దుకాణంలో విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకొని రూ. 15 లక్షల దాకా నష్టం వాటిల్లింది. శనివారం ఉదయం సంబంధిత రెడీమేడ్ వస్త్ర దుకాణం నుండి మంటలు వస్తున్న విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలాన్ని చేరుకుని మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. దుకాణంలో విద్యుదాఘాతం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుని ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. అగ్ని ప్రమాదం కారణంగా దుకాణంలో ఉన్న వస్త్రాలు కాలిపోయి రూ. 15 లక్షల పైబడి నష్టం వాటిల్లినట్లు బాధిత యజమాని వాపోయారు.

## ధ్వంసమైన ఈదులవంక కల్వర్టు పరిశీలన :14 గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

### యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేయండి అధికారులతో పరిటాల శ్రీరామ్

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ నుండి మల్లేపల్లికి వెళ్లే రహదారిలో గల ఈదులవంక కల్వర్టు బుధ, గురువారాల్లో కురిసిన వర్షాలకు ధ్వంసం అయింది. పత్రికల ద్వారా విషయం తెలుసుకున్న ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. మండల కేంద్రానికి వెళ్లే ఈ రహదారి లోని కల్వర్టు కూలిపోవడం వల్ల సుమారు 14 గ్రామాల ప్రజలకు ఇబ్బంది ఏర్పడిందని త్వరితగతిన కల్వర్టు నిర్మాణానికి ప్రయత్నాలు సాగించాలని పంచాయతీరాజ్ డిఈ శ్రీరాములుకు సూచించారు. కల్వర్టు మరమ్మతులకు ఏ మేరకు నిధులు అవసరం.. ఎప్పటిలోగా పూర్తవుతుంది వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కు వెంటనే ప్రతిపాదనలు పంపాలని శ్రీరామ్ అధికారులకు సూచించారు. తాను కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి నిధులు సమీకరిస్తానన్నారు. ప్రస్తుతం కల్వర్టు దెబ్బతినడం వలన మల్లేపల్లి, ఆకుతోటపల్లి, తాండ, బసిరెడ్డిపల్లి, ఇరికిరెడ్డిపల్లి, గుట్టకిందపల్లి, వెంకన్నగారిపల్లి, రామిరెడ్డిపల్లి, సిరగారిపల్లి తదితర గ్రామాల ప్రజలు మలకవేముల క్రాస్ లేదా తిమ్మా నాయన పాలెం మీదుగా పులివెందుల రోడ్డు దుర్గేల మీదుగా ముదిగుబ్బకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీంతో సుమారు 12 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోందని పలువురు శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. 2020లో కురిసిన భారీ వర్షాలకు మద్దిలేరు వాగు ఉప్పొంగిన నీటి ఉద్ధృతికి పూర్తిగా ఈ ఈదులవంక కల్వర్టు కొట్టుకుపోయింద న్నారు. అధికారులు తాత్కాలికంగా రాళ్లు, మట్టివేసి మరమ్మతులు చేసినా రెండోసారి అధిక వర్షాలకు మట్టి కొట్టుకుపోయి అంచులు విరిగిపడ్డాయన్నారు. గత ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలేయడం వలన నేడు ఈ సమస్య వచ్చిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరలోనేమరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు శ్రీరామ్ తెలిపారు. కార్యక్రమంలో తహశిల్దార్ నారాయణస్వామి, టిడిపి నాయకులు రమేష్ బాబు, ప్రభాకర్, తుమ్మల మనోహర్, వినోద్, వాటర్ ఆనంద్, సంకేపల్లి రమేష్, సిరగారిపల్లి రవి, నాగలగుబ్బల శేఖర్, బ్రాహ్మణపల్లి నాయుడు, గుర్తి నంద శేఖర్, చంద్ర, మల్లెల నారాయణస్వామి, అశోక్, చలమప్ప తదితరులు ఉన్నారు.

## నా విజయంలో అక్కాచెల్లెమ్మల పాత్ర ఎంతో ఉంది: రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### ఎమ్మెల్యే నివాసంలో రాఖీ కట్టిన సోదరీమణులు

ప్రజాభూమి, అనంతపురము





నా విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని, వారు ఎంతో చైతన్యంతో ఓటు వేసి నన్ను గెలిపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ నాలుగేళ్లలో వారికి అన్ని విధాలుగా మేలు చేసేలా పని చేస్తానని రక్షా బంధన్ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. శనివారం స్థానిక అర్బన్ టీడీపీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి నెలకొంది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీమణులు ప్రతిమ, నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ, పలు అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన అర్బన్ నియోజకవర్గంలోని మహిళలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ను దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని, వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా, ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత, ప్రశాంత వాతావరణం చాలా ముఖ్యమన్నారు. దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## దేవాలయాల్లో శ్రావణమాసం పూజలు -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి దేవాలయం, వేణుగోపాలస్వామి, సూగూరు ఆంజనేయ స్వామి, దక్షిణామూర్తి, గాయత్రీ దేవాలయం, రేణుక యల్లమ్మ, బాలాజీ దేవాలయం తదితర దేవాలయాల్లో తెల్లవారుజాము నుండి శ్రావణ శనివార పూజలు నిర్వహించారు. మూల విరాట్లను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో వేద పండితులు అలంకరించి మంత్రోచ్ఛారణల నడుమ పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా పలు వైష్ణవ ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకారాలు చేశారు. అన్ని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రాకారోత్సవం నిర్వహించారు. హిందూపురం పట్టణం తిరుమలకొండ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నుండి పోచనపల్లి రహదారి నడుమ తిరుమల దేవర స్వామి ఆలయం వరకు మహిళలు బియ్యం పిండి, బెల్లం తో తయారుచేసిన సెలిమిడిని ప్రత్యేకంగా అలంకరించుకుని తలలపై మోసుకొచ్చి జ్యోతులతో స్వామివారికి హారతులు ఇచ్చారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రావణం మాసంలో వెంకటేశ్వర స్వామికి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం కూడా రావడం, పవిత్ర పౌర్ణమి కావడం చాలా శుభసూచకమని పేర్కొన్నారు. విశేష పూజలు నిర్వహిస్తే స్వామి అనుగ్రహం ఫలితం ప్రాప్తిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రతినిధులు వైసిపి శ్రీనివాస్, అనింద్ర, డీకే బాబు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### -రహదారి పనులు పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో అధికారులు, గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య సూచించారు. శనివారం పరిగి బస్టాండ్ వద్ద జరుగుతున్న నూతన రహదారి పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న ఈ రహదారి పనులు మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని, ఇంకా మరిన్ని రోడ్లు రూ.92.5 కోట్లలో అన్ని రహదారులు హిందూపురంకు రానున్నాయని తెలిపారు. హిందూపురం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బాలకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని తెలియ జేశారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, టీడీపీ నాయకులు సుమో సీనా, నూరుల్లా, ప్రవీణ్, రూరల్ మండల కన్వీనర్ రాము, మున్సిపల్ డిఈఈ. వాణి, మున్సిపల్ ఏఈ. శంకర్, కాంట్రాక్టర్ వై.సీ. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యువకులు

### -బాలుడి వైద్య సహాయానికి ఆర్థిక సహకారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చిన్నతనంలోనే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నాలుగేళ్ల బాలుడి వైద్య చికిత్సల కోసం యువకులు ఆర్థిక సహకారం అందించి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలోని శాంతి నగర్ లో నివాసముంటున్న హిదాయత్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి అద్నాన్ అని నాలుగు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ఆ బాలుడు గత కొన్ని నెలలుగా బ్రౌన్ మారో క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తనకు ఉన్న సంపాదనతో కుటుంబ పోషణ చేసుకుంటూ, తన కుమారుడికి వైద్యం చేయిస్తున్నాడు. అయితే పూర్తిస్థాయిలో వైద్యాన్ని అందించాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఏమి చేయాలో తెలియక హిదాయత్ బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని అల్ ఇందాద్ ట్రస్ట్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ట్రస్ట్ అధ్యక్షులు ఎండిఎస్ అమన్ ఇతర సభ్యులతో చర్చించి హిదాయత్ కుమారుడు అద్నాన్ వైద్యం కోసం తమ వంతు సహాయ అందించాలని నిర్ణ యించారు. యువ కులందరూ కలిసి శనివారం హిదాయత్ కు రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీంతో వెంటనే స్పందించి సహాయాన్ని అందించిన ట్రస్ట్ సభ్యులందరికీ హిదాయత్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో దాతలు ఎవరైనా స్పందించి తన కుమారుడి వైద్య సేవల కోసం సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఉమర్ ఫారూఖ్, కోశాధికారి అర్షాద్, రక్తదాతల సంఘం అధ్యక్షులు సాదిక్, కార్యదర్శి ఉస్మాన్, హసీబ్, అనీస్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీలపై ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దు

### వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

### ఎమ్మెల్యే దగ్గుపాటితో నూతన సీఐ మర్యాద పూర్వక భేటి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



వన్ టౌన్ పరిధిలో అధిక వడ్డీలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, వీటి విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని నూతన సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం వన్ టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు, స్థానిక ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ వద్దని సీఐకి ఎమ్మెల్యే సూచించారు. వన్ టౌన్ లో విధులు కాస్త కష్టతరంగా ఉంటాయని రాజకీయపరంగా ఎలాంటి ఒత్తిళ్లు మీకు ఉండవన్నారు. ముఖ్యంగా ఇటీవల అధిక వడ్డీల పేరుతో మధ్యతరగతి వర్గాల వారిని వేధిస్తున్నారని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే వారిపై చర్యలు ఉండాలన్నారు. ఇందులో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించవద్దన్నారు. తమ వైపు నుంచి పోలీసులకు పూర్తి సహకారం ఉంటుందని, స్వేచ్ఛగా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## దశరథస్వామి అన్నదానం

ప్రజా భూమి చక్రాయపేట



3వ శ్రావణమాసంలో దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు అన్నదానం రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు 3వ శ్రావణమాసం గండికి పాదయాత్ర వచ్చే భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు శ్రీరాముని కుల గురువైన వశిష్ట మహర్షితో తపస్సు చేసిన ప్రదేశం శ్రీరాముడు స్వయం ప్రతిష్టించిన తన తల్లిదండ్రులైన దశరథ మహారాజు స్వామి, భక్తుల కోరిన కోరిక తీర్చే కొంగు బంగారయ్య స్వామి శనివారం ఉదయం నుంచి తాళంభజన మరియు వాల్మీకి రామాయణం పారాయణం జరిగినది ఈ కార్యక్రామనికి అన్నదాత, గండి కోట రామసుబ్బారెడ్డి శ్రీమతి పద్మావతి వారి కుమారుడు వెంకట రామిరెడ్డి శ్రీమతి విజయకుమారి వారి కుటుంబ సభ్యులు ఆలయ ధర్మకర్త సోము రామ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సానే సుబ్బ రామయ్య, కువైట్ సిద్దయ్య, సోము పెద్ద సిద్దయ్య , సోము సిద్దయ్య, సోము బుజ్జి బాబు,మేడి శెట్టి రెడ్డయ్య, మరియు భక్తులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమం దశరథ మహారాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి

## అన్నా - చెల్లెల్ల అనురాగ బంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



అక్కా – తమ్ముడు, అన్నా– చెల్లెల్ల ఆప్యాయతకు, అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరభావంతో, ప్రేమానురాగాలతో జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ఆత్మీయ బంధం వెల్లి విరుస్తుందని అన్నారు. రాఖీ పౌర్ణమి పండుగలో అక్కా– చెల్లెల్లు రాఖీ కట్టి అన్న, తమ్ముళ్ల ఆశీర్వాదాలు తీసుకుని, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా బంధం మరింత గాఢమవుతుందని అన్నారు. ఈ ఆచారం అనాది కాలం నుంచి భారతీయ సంస్కృతిలో భాగమై, కుటుంబ వ్యవస్థను బలపరిచే ఒక సువర్ణ సంప్రదాయంగా కొనసాగుతోందని తెలిపారు. సమాజంలో పరస్పర సహకారం, సోదరభావం, ఐక్యత పెంపొందించడంలో రాఖీ పౌర్ణమి ప్రత్యేక స్థానం కలిగి ఉందని వివరించారు. అంతేకాకుండా, ప్రస్తుత కాలంలో కుటుంబ విలువలు, సోదరభావం కొంత తగ్గుతున్న నేపథ్యంలో ఇలాంటి పండుగలు కొత్తతరం యువతలో అనుబంధాలను గుర్తు చేస్తాయని, వాటిని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి రోజున ప్రతి సోదరుడు తన చెల్లెలి భద్రత, సంతోషం కోసం కట్టుబడి ఉండాలని, అది మన సంప్రదాయానికి తగిన మార్గమని తెలిపారు.

## అన్నా చెల్లెలి అనుబంధం జన్మజన్మల సంబంధం

### బీటెక్ రవి, జయ భరత్ రెడ్డి లకు రాఖీ కట్టిన సోదరి

ప్రజాభూమి, పులివెందుల



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని, పులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి , మారెడ్డి భరత్ రెడ్డికి సోదరి మారెడ్డి పద్మలలిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నా చెల్లెలు, లేదా అక్క తమ్ముళ్లు మధ్య ప్రేమానురాగాల సూచికగా ఈ పండుగను సంతోషంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అన్నదమ్ములు మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ ఈ రాఖీలు కట్టడం జరిగిందన్నారు.

## అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ నిలువెత్తు నిదర్శనమన్న ఎంపీ అవినాష్ రెడ్డి

### రాఖీలు కట్టిన మహిళలు

ప్రజాభూమి, పులివెందుల



రాఖీ పౌర్ణమి ని పురస్కరించుకొని మహిళలు ఉదయాన్నే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీలు కట్టి అక్షింతలు వేసి దీవిం చారు. ఎంతోమంది దుష్టశక్తులు మీ విజయాలను ఆపాలని చూసేందుకు ప్రయత్నించినా, ఈ రక్షా బంధన్ మిమ్మల్ని కాపాడతాయన్నారు. అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ నిలువెత్తు నిదర్శనం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.

## నల్లగొండువారి పల్లె ఘర్షణ కేసులో 8 మంది అరెస్ట్


ప్రజాభూమి, పులివెందుల

ఈనెల 6వ తేదీ పులివెందుల మండలంలోని నల్లగొండ వారి పల్లె వద్ద జరిగిన ఘర్షణ కేసులో తెలుగుదేశం కార్యకర్త ధనుంజయ్ ఫిర్యాదు మేర కు దాదాపు 50 మంది పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన విషయం విధితమే. శనివారం ఈ కేసుకు సంబంధించి ఎనిమిది మంది వైకాపా కార్యకర్త లను అరెస్టు చేసినట్లు డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. మునీంద్ర,మనోహర్,చంద్రబాబు నాయుడు,గుండాలయ్యా,గంగిరెడ్డి,గోపాల్, అంకాల్ రెడ్డి, క్రిష్టిపాటి గంగిరెడ్డి లను అరెస్టు చేసిన వారిని కోర్టు ముందు హాజరు పరచనునట్లు ఆయన తెలిపారు. అలాగే అదే రోజు వైకాపా నాయకులు రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ల పై జరిగిన దాడి కేసులో ఇంకా రామలింగారెడ్డి ( వేల్పుల రాము )స్టేట్మెంట్ ఇవ్వలేదని, స్టేట్మెంట్ ఇచ్చిన అనంతరం దాడికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పులివెందుల జడ్పిటిసి కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ని గెలిపించండి

### - జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేముల



పులివెందుల జడ్పిటిసి గా బరిలో దిగిన కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ని ఉప ఎన్నికల పోటీల్లో గెలిపించాలని జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబానికే సాధ్యమని చెప్పారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి అనేక సమస్యలు పరిష్కరించి బీటెక్ రవి కుటుంబం ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. మారెడ్డి లతా రెడ్డి గెలుపు పులివెందుల అభివృద్ధి కి మొదటి అడుగు అని జయరామి రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల ప్రజలు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి మారెడ్డి లతా రెడ్డి ని గెలిపించి పులివెందుల అభివృద్ధి కి బాటలు వేసేందుకు కృషి చేయాలని కోరారు.

**కూటమి పార్టీ కార్యకర్తలకు పిలుపు**

టిడిపి, జనసేన పార్టీ, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒక తాటి పై నిలబడి పులివెందులలో ఇంటింటికి వెళ్లి కూటమి టిడిపి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి పిలుపునిచ్చారు. పింఛన్లు పెంపు కార్యక్రమం, తల్లికి వందనం పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

## జడ్పిటిసి ఉప ఎన్నికలలో విజయవంతంగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రచారం విజయవంతంగా సాగిందని అని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షు రాలు ఎస్.డి .విజయ జ్యోతి తెలిపారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు నల్లగొండవారి పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పిటిసి గా పోటీ చేస్తున్న మొయిల్ల శివ కళ్యాణ్ రెడ్డి కి హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని వారు అభ్యర్థించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి, పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో కాంగ్రెస్ పార్టీ తరపున వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమం త్రి అయ్యాడని ఆయన చేసిన అభివృద్ధి మమ్మల్ని గెలిపిస్తుందని అంతేకాకుండా పులివెందుల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ప్రతి ఒక్కరి స్పందన చూస్తుంటే కచ్చితంగా మేమే గెలుస్తామని వారు తెలిపారు అంతేకాకుండా నల్గొండవారి పల్లె పోలింగ్ బూతును మార్చి నల్లపురెడ్డి పల్లెకు పోయి ఓట్లు వేయమని అక్కడ ఉండే ఊరి ప్రజలకు చెప్పడం అధికారులకు సమంజసం కాదని నల్గొండ పల్లెలో సుమారు 700 ఓట్లు ఉన్నాయని ఊరి ప్రజలందరూ అభిప్రాయం మా పోలింగ్ బూత్ ఇక్కడే ఉండాలని ప్రజలంద రూ కోరుకుంటున్నారు అంతేకాకుండా ఇక్కడ వృద్ధులు వికలాంగులు చిన్నపిల్లల తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడతామని చెబుతున్నారు అందువల్ల ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నల్లగొండవారి పల్లెలోనే పోలింగ్ బూత్ పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి , రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అలీ ఖాన్, జిల్లాకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీలు మైనుద్దీన్, కమల్ భాష, కడప జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షురాలు సంజయ్ కాంత ,కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్, కడప డివిజన్ ఇంచార్జ్ లు హరి ప్రసాద్,అమీద్, నీలం గఫార్,ముబారక్ భాష, జాబీర్,చిన్న రహమతుల్లా ఖాన్,షామీర్ హుస్సేన్, కరీం, సిద్ధిక్, జోహార్, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగయ్య, పెండ్లి మరి మండల పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా , పులివెందుల నియోజకవర్గ నాయకులు ఖాదర్ బాషా, లింగాల మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి,బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయ కులు పుల్లూరు భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలంలో ఎన్డీఏ కూటమి ఇంటింటి ప్రచారం

### జెడ్పీటీసీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలుపుకు ఉత్సాహభరిత మద్దతు

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట మండల పరిధిలోని రాచగూడ పల్లె గ్రామపంచాయతీ కుడములూరు, బెస్తపల్లి, దర్జిపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారం శనివారం ఉదయం వేడుకగా జరిగింది. ఈనెల 12వ తేదీన జరగబోయే జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అడ్డలూరి ముద్దు కృష్ణారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్డీఏ కూటమి నాయకులు పిలుపునిచ్చారు ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, నెల్లూరు శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహనరాజు పాల్గొని ప్రచారాన్ని ఉద్ఘాటించారు. ప్రజల మద్దతు కోరుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల వివరాలను గ్రామస్తులకు తెలియజేశారు. బెస్తపల్లి గ్రామంలో నాయకుల రాకకు గ్రామస్తులు గాంభీర్యంగా స్వాగతం పలికారు. చాపల రమణ, అద్దాల చిన్నయ్య, ఇతర గ్రామ పెద్దలతో కలిసి దుశాలవ గజమాలలతో సన్మానించి, బాణాసంచా కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు ""మత్స్యకారులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు హామీ"" ఈ సందర్భంగా, బెస్తపల్లి, దర్జిపల్లి వంటి గ్రామాల్లో నివసిస్తున్న మత్స్యకారులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలపై మంత్రి గారికి వినతిపత్రం అందజేశారు. బస్సులు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి , "త్వరలో కడప నుంచి ఒంటిమిట్ట బెస్తపల్లి – దర్జిపల్లి గ్రామాల మధ్య ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు అలాగే, మత్స్యకారుల అవసరాల కోసం వసతిగృహాల ఏర్పాటు కోసం స్థలాన్ని గుర్తించి, సంబంధిత అధికారులతో చర్చించి, తగిన స్థలాన్ని కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు గ్రామాభివృద్ధికి కూటమి కృషి ఈ ప్రచారంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు హరిప్రసాద్, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, బీసీ సంఘాల నేతలు వెంకటరమణ, సుంకేసుల చౌడయ్య, హరినాథ్ రెడ్డి, రాచపల్లి శ్రీను (జగన్మోహన్ రాజు), రమణ, ఇతర పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఇంటింటికీ వెళ్లి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.

## అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పది - సీఐ. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె





అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని సీఐ. నరసింహులు తెలిపారు. శ్రావణ మాసం మూడవ శనివారం కావడంతో గండిక్షేత్రానికి వేలాది మంది భక్తులు కాలినడకన గండిక్షేత్రం కు చేరుకుని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకుంటారు. కాలినడకన గండిక్షేత్రానికి వెళ్లే భక్తులకు మార్గ మధ్యలోని వేంపల్లి లోని హనుమాన్ జంక్షన్ సర్కిల్ వద్ద దాతల సహకారంతో పసుపులేటి బాబు, ప్రసాద్, చిన్న, కోనేటి నారాయణ, సుదర్శన్, అంజి ల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సీఐ నరసింహులు ప్రారంభించారు. అనంతరం సీఐ నరసింహులు మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని, కాలినడకన వెళ్లే శ్రీ ఆంజనేయ స్వామి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం గొప్ప కార్యక్రమం అని నిర్వాహకులను అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరూ కూడ మానవత్వంతో సేవాదృక్పథానికి పాటు పడాలని అన్నారు. అనంతరం పసుపు లేటి బాబు, ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాస ఉత్సవాలకు దాతల సహకారంతో శ్రీ ఆంజనేయ స్వామి భక్తులకు హనుమాన్ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల ఆకలి, దప్పికలు తీర్చడం కోసం తమ వంతు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు బాబు, ప్రసాద్, చిన్న, కోనేటి నారాయణ, సుదర్శన్, అంజి తదితరులు తెలిపారు.

## జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి మధు స్వామి ప్రచారం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల పరిధిలో జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన సీనియర్ జర్నలిస్ట్, మండల పురోహితుడు మధు స్వామి ప్రచారాన్ని వేగంగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం నాడు ఆయన నర్వకాటిపల్లి, బోగేపల్లి, రైల్వే స్టేషన్ కాలనీ, చెంచువారిపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మధు స్వామి మాట్లాడుతూ, "స్థానిక పాలనలో ప్రత్యేకత కలిగిన అభిప్రాయాలతో, ప్రజాసేవ పట్ల నిబద్ధతతోనే ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాను. పార్టీ రాజకీయాలకు అతీతంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడానికి అవకాశం ఇవ్వాలి. మీ ఓటును 'టార్చ్ లైట్' గుర్తుపై వేయండి, నాకు మీ ఆశీర్వాదాన్ని ప్రసాదించండి" అని ప్రజలను కోరారు తాను గతంలో జర్నలిజం వేదికగా అనేక ప్రభుత్వ విధానాలపై స్పష్టమైన విమర్శలు చేస్తూ, ప్రజల గొంతుకగా నిలిచిన అనుభవం ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉపయోగపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు పార్టీల రాజకీయాల్ని బైటపెట్టే స్థాయిలో ప్రజల సంక్షేమం కోసం స్వతంత్రంగా పోరాడతానన్న నమ్మకం ఆయన మాటల్లో స్పష్టంగా వినిపిస్తోంది. ముఖ్యంగా, తాను ఎటువంటి వర్గానికి జారకుండా, గ్రామీణ అభివృద్ధికి మద్దతుగా నిలిచే శక్తిగా మలచుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్టు ప్రచారంలో తెలియజేశారు ప్రత్యామ్నాయ రాజకీయ శైలికి ఆదరణ ఇప్పటివరకు జరుగుతున్న ప్రచారంలో మధు స్వామి ప్రజల సమస్యలపై గళమెత్తుతూ, అధికార పక్షాల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపి స్తున్నారు. ఆయన అనుభవం, బుద్ధి, వ్యక్తిత్వం జెడ్పీటీసీ పోటీకి కొత్త చైతన్యాన్ని తీసుకువచ్చినట్టు పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజా సమస్యలపై ఆందోళన వ్యక్తం చేయడంలో ఆయనకున్న ప్రామాణికత, మద్దతుదారుల్లో నమ్మకాన్ని పెంచుతున్నది. ఒంటిమిట్ట మండల అభివృద్ధికి నేను ప్రత్యామ్నాయ శక్తిని ఏర్పరిస్తాను అనే ఆయన ధీమా ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తోంది.

## నల్లపురెడ్డి పల్లెలో టిడిపి రోడ్ షో - భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు

### మారెడ్డి లతారెడ్డి గెలుపు ఖాయం :టిడిపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా శనివారం పులివెందుల మండలం నల్లపురెడ్డి గ్రామంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ,బిజెపి ఎంపీ సీఎం రమేష్ , మంత్రి సబితా, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఆర్ శ్రీనివాసులురెడ్డి, బీటెక్ రవి, జడ్పిటిసి అభ్యర్థి లతారెడ్డి ఎన్నికల ర్యాలీ ప్రచారంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేదీ జరగబోయే జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో మా రెడ్డి లతారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నా రు. సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటుని వేసి గెలిపించాలన్నారు. నియోజవర్గంలోని సమస్యలు పరిష్కారం కావాలంటే లతా రెడ్డి తోనే సాధ్యమవు తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికీ మీకు అండదండలు ఉంటాయన్నారు.ఐదు సంవత్సరా లుగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పనిచేసి మీ ప్రాంతానికి ఏం చేశారన్నారు. కనీసం ఎర్రబల్లె చెరువుకు నీళ్లు కూడా తెప్పి లేకపోయారన్నారు. కానీ ఈనాడు బీటెక్ రవి ఎర్రబల్లి చెరువుకు ప్రత్యేక పైపులైను వేయించి నీటిని తెప్పించారన్నారు. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసింది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఆగస్టు 15 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలను గత 40 ఏళ్లుగా వైఎస్ కుటుంబ మోసం చేస్తూనే ఉందన్నారు. మంచి అవకాశం వచ్చింది ఒక్కసారి మా రెడ్డిలతా రెడ్డికి అవకాశం ఇవ్వాల న్నారు. అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ శ్రీ చదిపిరాళ్ల భూపేష్ ,సుబ్బరామిరెడ్డి మా రెడ్డిరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక బి. రాజేంద్ర ప్రసాద్

ప్రజాభూమి, ముదిగుబ్బ



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గతంలో పనిచేసి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం APUS రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతూ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల బత్తలపల్లిలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బి.రాజేంద్ర ప్రసాద్ ను ఈరోజు ఒంగోలులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ సంఘం బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని తెలియజేస్తూ రాష్ట్ర శాఖ వారికి ధన్యవాదములు తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, సురేష్ బాబు ఉమ్మడి జిల్లా శాఖ తరుపున రాజేంద్రప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన న్యాయవాదుల క్రికెట్ పోటీలు

ప్రజాభూమ మార్కాపురం



మార్కాపురం బార్ అసోసియేషన్ & స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర. దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కళాశాలలో న్యాయవాదుల క్రికెట్ పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం. శుభవాని చేతులమీదుగా ప్రారంభమైన ఈ పోటీల్లో న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి కిషోర్ కుమార్ మ్యాచ్ లో అద్భుత ఆటతో మెప్పించారు. కార్యక్రమంలో అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి ఎం.బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు సయ్యద్ అలీ జహీర్, వి. నాగేంద్ర కుమార్ కడియం రామయ్యఆస్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఎం. సుబ్బారెడ్డి, జూనియర్, సీనియర్,న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల క్రికెట్ పోటీలో కప్పు గెలిచినా అన్వర్ బేగ్ టీమ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కళాశాలలో మార్కాపురం బార్ అసోసియేషన్ & స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదుల క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మూడు టీములు పాల్గొనగా రెండు మ్యాచ్చులో న్యాయవాది మొగల్. అన్వర్ బేగ్ టీమ్ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఫైనల్ మ్యాచ్ లో ఏడు వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో అద్భుతమైన ప్రతిభ కనబరిచి కప్పు గెలిచిన బృంద సభ్యులకు స్వాతంత్ర దినోత్సవం నాడు న్యాయమూర్తుల చేతుల మీదుగా కప్పు అందుకోనున్నారు. ఈ మేరకు విజేతలకు తోటి న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అన్నా'-చెల్లి ఆత్మీయ రక్షా బంధన్.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తోబుట్టువుల ఐక్యతను,పరస్పర ప్రేమ,ఆప్యాయత,అనురాగాలను ప్రతిబింబించే విధంగా గిద్దలూరు మాజీ మ్మెల్యే, మార్కాపురం వైఎస్ఆర్సిపిసమన్వయ కర్త అన్నారాంబాబు తనతోబుట్టువుసరోజ (బేబీ)తో కలిసి మార్కాపురం పట్టణంలోని వారి నివాస గృహంలో రక్షాబంధన్ వేడుక రాఖీ పండుగ జరుపుకున్నారు వైఎస్ఆర్సిపికడప జిల్లా కలసపాడు నుంచి తరలివచ్చినలిచెల్లి సరోజ కట్టిన రాఖీని అందుకొని..పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. దుర్గాకుమారి,రాంబాబు దంపతులు ఆమెకు పట్టు వస్త్రాలు,కానుకలు అందించి రాఖీ పండుగ విశిష్టతను చాటి చెప్పారు.జగతిలో అన్నా చెల్లెల్ల అనుబంధాలు ఇలాగే వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## ప్రజానేత పీవీఎన్ మాధవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి డా. ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర బీజేపీ రథసారథి పీవీఎన్ మాధవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి. ఈ మేరకు విడుదల చేసిన ప్రెస్ నోట్లో డా. ఏలూరి పేర్కొంటూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజానేత ( పీవీఎన్ మాధవ్ .జన్మదినం సందర్భంగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని పేర్కొన్నారు.. తన ప్రసంగాల ద్వారా యువతలో జాతీయ భావం, ఆధ్యాత్మిక చింతన, సమైక్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం నింపే నాయకుడు మాధవ్ని కొనియాడారు. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ మార్గాన్ని అనుసరిస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. మాధవ్ ఆరోగ్యంగా, ఆనందంగా,ప్రజాసేవలోజీవితకాలం గడపాలని. భవిష్యత్తులో రాష్ట్రం కోసం, దేశం కోసం మరెన్నో సేవలు అందించాలి అని డా. ఏలూరి రామచంద్రారెడ్డి తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కు రాఖీలను కట్టిన వీరమహిళలు..

ప్రజా భూమి,తిరుపతి



రాఖీ పండుగను పురస్కరించుకొని జనసేన పార్టీ వీరమహిళలు.. ఆకేపాటి సుభాషిని, తోట జయంతి, రాధా, శాంతి యాదవ్, అమృత, శిరీష, చందన, లావణ్య, వరలక్ష్మి తదితరులు శనివారం తిరుపతిలోని ఎన్జీవో కాలనీ ఆఫీస్ నందు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కు రాఖీ లను కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాఖీ పండుగ ఎంతో పవిత్రమైనదని, సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే ఈ అపురూపమైన వేడుక రాఖీ పండుగన్నారు. ఆప్యాయత, అనురాగాల నడుమ మా వీరమహిళలతో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆనందాన్ని వ్యక్తం చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మహిళలందరిపై నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానన్నారు. మా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా పార్టీలో మహిళలకు పెద్దపీట వేస్తారని, అందుకే మా పార్టీలోని మహిళలను వీరమహిళలుగా పిలుస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో.. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల అధ్యక్షతన రాష్ట్రంలో మహిళలందరూ సంతోషంగా ఉంటారని హామీ ఇచ్చారు. మహిళల రక్షణనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## ధర్మవరం అక్కా, చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలి: దానికి నాతో పాటు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రక్షా బంధన్ వేడుకల్లో ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్**

**పరిటాల శ్రీరామ్ కు రాఖీ కట్టేందుకు పోటీ పడ్డ మహిళలు**

**పార్టీ కార్యాలయంలో రక్షా బంధన్ సందడి**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలని దీనికి నాతో పాటు ప్రభుత్వం కూడా కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి.పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, పట్టణానికి చెందిన పలు వర్గాలకు చెందిన మహిళలు రాఖీలు కట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం కనిపించింది. శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు. తనకన్న పెద్ద వయసు ఉన్న వారు శ్రీరామ్ ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ,అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు. వీరికి కొంత మేర తాను రుణపడి ఉన్నారన్నారు. చేనేత వృత్తిలో మహిళలది కీలక పాత్ర ఉందన్నారు. అయితే చాలా మందికి ఇటీవల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పార న్నారు. వీరి కోసం గార్మెంట్స్ తరహా పరిశ్రమలు తీసుకురావడంతో పాటు పలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. వీటిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ తో మాట్లాడామన్నారు. త్వరలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్కచెల్లెళ్లకు రక్షా బంధన్ సందర్భంగా శ్రీరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కంటి జబ్బులపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజా భూమి హిందూపురం టౌన్



కంటికి సంబంధించిన జబ్బుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రినిటీ సర్వీసెస్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా, కార్యదర్శి ఉషారాణిలు సూచించారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంబంధిత సంస్థ ఆధ్వర్యంలో 125వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు నేహా, భవానిలు కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా 425 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 189 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికీ బెంగుళూరులోని శంకర్ నేత్రాలయలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు, కంటి అద్దాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ, కంటి జబ్బులు వచ్చిన వెంటనే వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగిన చికిత్సలు చేయించుకోవాలన్నారు. మానవ శరీరంలో కంటి భాగం ఎంతో నున్నితవైందన్నారు. ఇందులో భాగంగా కంటి జబ్బులపై సూచనలు అంద జేశారు. అనంతరం గత నెల శస్త్ర చికిత్సలను చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు జీఆర్ రమేష్, కల్లూరు ప్రభులు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ నరసింహా మూర్తి, రహమతుల్లా, క్యాంప్ ఇన్చార్జ్ శివ ప్రకాష్, శంకర్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇందిరమ్మ కాలనీలో నీట మునిగిన పలు గృహాలు

**పరిటాల శ్రీరామ్ సూచనతో నీట మునిగిన ఇండ్లను పరిశీలించిన కమిషనర్ తెదేపా నాయకులు**

**తక్షణమే నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేసే విధంగా ప్రత్యామ్నాయం చూడాలని పరిటాల శ్రీరామ్ సూచన స్పందించిన మున్సిపల్ అధికారులు**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



గత మూడు రోజులుగా పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఇందిరమ్మ కాలనీలో గల పలు గృహాలు నీట మునిగాయి.రాత్రి కురిసిన భారీ వర్షానికి దాదాపు 50 ఇళ్లలో నీరు చేరి ఆహార ధాన్యాలు బట్టలు ఇంటి సామాగ్రి నీట మునగడంతో కాలనీవాసులు నిరాశ్రులయ్యారు. జరిగిన నష్టాన్ని తెదేపా నాయకులు తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులను,మున్సిపల్ అధికారులను వెళ్లి పరిశీలించాలని తక్షణమే నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేసే విధంగా ప్రత్యామ్నా యం చూపాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,పట్టణ తెదేపా అధ్యక్షులు పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్,రామకృష్ణ,బొట్టు కృష్ణ తదితరులు ఇందిరమ్మ కాలనీలో నీట మునిగిన ఇళ్లను పరిశీలించి అప్పటికప్పుడు మురుగు కాలువలలో ఉన్న స్ప్రింట్ ను తీసే వేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ మేస్త్రి లో ఆదేశించారు.

## చండీ హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణిశ్రీనివాసులు..!

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)



తాతయ్య గుంట గంగమ్మ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆరణి కి ఆలయ ఈ వో జయకుమార్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ తరువాత ఆలయం లో శ్రావణ పౌర్ణమి సంధర్భంగా నిర్వహించిన చండి హెూమంలో అయన పాల్గొని గంగమ్మఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్ తదితరులు వున్నారు.

## అక్కాతమ్ముళ్లు, అన్న చెల్లెల్లు మధ్య ఉన్న అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి..

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...

ప్రజా భూమి, తిరుపతి



అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు మధ్య ఉన్న అనుబంధానికి, ఆప్యాయతకు, ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.. రాఖీ పౌర్ణమి వేడుకలు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారి ఇంట్లో ఘనంగా జరిగాయి. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి వారి అక్క,చెల్లెలు శోభారాణి, తెజోవతిలు రాఖి కట్టి,స్వీట్స్ తినిపించి ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని సోదరీమణులకు మీ సోదరుడిగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. ప్రతి ఇంట్లో అన్న లేక తమ్ముడు తమ తోడ పుట్టిన అక్క చెల్లెళ్లకు తాను అండగా అన్నాను అనే భరోసా,ధైర్యం ఇవ్వాలని సూచించారు.రాఖీ అంటే కేవలం ఓ దారం కాదు. అది అక్క తమ్ముడు, అన్నా చెల్లె అనుబంధాలకు ఓ భావోద్వేగాల సంకేతమన్నారు.



## తుడా నిధులతో వెదురుకుప్పం, కర్వేటినగరం మండలాలు అభివృద్ధి....తుడా చైర్మెన్



ప్రజా భూమి, తిరుపతి

గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు శనివారం తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అభివృద్ధిని ఆకాంక్షించే దివాకర్ అన్న కూడా చైర్మన్ గా రావడం తనకు సంతోషంగా ఉందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తుడా పరిధిలో ఉన్న వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల అభివృద్ధికి తుడా నిధులను వెచ్చించాలని కోరారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ స్పందిస్తూ త్వరలోనే వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలలో పర్యటించి తుడా నిధులతో కావలసిన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా వారు తుడా చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టి. సుబ్రమణ్యం పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,రామచంద్రాపురం,

రామచంద్రాపురం మండలం కొత్త వేపకుప్పం గ్రామానికి చెందిన టి. సుబ్రమణ్యం అనారోగ్యంతో మృతి. మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానికులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులకు తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677